నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
17వ వసంతంలోకి
శుక్రవారం 6 సెప్టెంబరు 2024 పేజీలు 8

# గురువులు దైవంతో సమానం

## - జిల్లా కలెక్టర్ విజయేందర బోయి

**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** గురువులను దైవంగా భావించే సంస్కృతి మనదని, తల్లిదండ్రుల తర్వాత గురువులదే స్థానం అని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవానికి జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటామని, గురువులను దైవంగా భావించే సంస్కృతి మనదని, తల్లిదండ్రుల తర్వాత గురువులదే స్థానం అని, గురువులు పౌరులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారందరూ ఉత్తమ పౌరులుగా తయారయ్యేలా చూడాలని అన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు, క్రమశిక్షణ, సమాజంపై అవగాహన, కమ్యూనికేషన్ స్కిల్స్, హ్యాండ్ రైటింగ్, వ్యక్తిగత పరిశుభ్రత, పెద్దలను గౌరవించే విధానాలను వారికి నేర్పాలని, ఇంట్లో తల్లితండ్రులు చెబితే పిల్లలు అంతగా గుర్తించుకోరని కానీ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు ఏం చెప్తే అది విద్యార్థులు ఎక్కువ కాలం



గుర్తుంచుకుని దానిని పాటిస్తారని ఆమె అన్నారు. ప్రైమరీ టీచర్లకు చాలా ఓపిక, సహనం ఉండాలని, విద్యార్థుల భవిత, భవిష్యత్తు ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని, ముఖ్యంగా ప్రైమరీ టీచర్లు పై ఉందని ఎందుకంటే ఒక విద్యార్థి మొదటగా పాఠశాలలో చేరినప్పుడు ఏవైతే నేర్చుకుంటారో అది ఎల్లకాలం గుర్తించుకుంటూ నేర్చుకున్న క్రమశిక్షణ, చదువు వంటివి హై స్కూల్ / కళాశాల దశలో వారికీ అలవాటు అవుతుందని ఆమె అన్నారు. మా నాన్న ఉపాధ్యాయుడిగా ఎన్నో సంవత్సరాలు విద్యానందించి పాత్రికేయుడిగా అలాగే కవిగా పనిచేసారని, అలాగే మా అమ్మ టీచర్ గా ఎన్నో సంవత్సరాలు విద్యార్థులకు విద్యానందించారని ఆమె తెలిపారు. జిల్లాలో తను పర్యటించే ప్రాంతంలోని దగ్గరగా ఉన్న కేజీబీవీ లేదా పాఠశాలలకు తప్పకుండా వెళుతున్నానని, అక్కడ విద్యార్థినీ, విద్యార్థులతో మాట్లాడి అక్కడ వారి చదువు, విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, ఇతర అంశాలపై వారిని అడిగి తెలుసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 38 మంది ఉపాధ్యాయులను శాలువాలు, మేమేంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి ఉమామహేశ్వర్, ఈ.ఈ. హౌసింగ్ వైద్యం భాస్కర్, జిల్లా వెల్ఫేర్ అధికారి, ఎ.డి. అనసూయ, ఎ.ఎం.ఓ. శ్రీనివాసులు, సీ.ఎం.వో. బాలు యాదవ్, మానిటరీ ఆఫీసర్ సంపత్, ఎం.ఈ. ఓ లు, ఉపాధ్యాయులు, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీ ఫోటోపై ప్రోటోకాల్ రగడ



## - అసహనం వ్యక్తం చేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఫ్లెక్సీలో ఏర్పాటు చేసిన ఫోటోపై రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో విద్యాశాఖ అధికారులు నిర్వహించిన గురుపూజోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ పై తన ఫోటో ఎక్కడో మూలకు చిన్నగా ఉందని తను కూడా 45 ఏళ్ల నుండి రాజకీయంగా ప్రజలకు సేవ చేస్తూ ఈరోజు వరకు ఎలాంటి అవినీతికి పాల్పడలేదని అలాంటి వ్యక్తినైనా తనపై ఇంత అగౌరవంగా ఫ్లెక్సీలో తన మొఖం కూడా సరిగా లేని ఫోటో ఫ్లెక్సీలో ఏర్పాటు చేయడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



ఎవరికైనా కొంతవరకే సహనం ఓపిక ఉంటుందని, మరోసారి ఇలాంటి సంఘటన జరగకుండా చూసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు జరుగుతున్నప్పుడు ఇతర జిల్లాలకు వెళ్లి ఏమని అడగాలని ఆయన మండిపడ్డారు. నేను కూడా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు అని, క్యాబినెట్ హొదా కలిగిన వ్యక్తికి మీరు ఇచ్చే మర్యాద ఇదేనా అని అధికారులను ప్రశ్నించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆయన హెచ్చరించారు. ఈ సంఘటనపై విద్యాశాఖ అధికారులు ,ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డిని క్షమించమని అడిగిన ఆయన అసంతృప్తితోనే కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేసి సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలి

## - రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు







**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** సమాజ పరివర్తనలో విద్య అగ్రభాగాన ఉంటుందని అలాంటి విద్యను బోధించే ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేసి సమ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఉద్బోధించారు. డా. సర్వేపల్లి రాధా కృష్ణ జన్మదినం అయిన సెప్టెంబర్ 5 గురువారం రోజు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగిస్తూ సర్వే పల్లి రాధకృష్ణ ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి హొదా లో పని చేశారని వారి పుట్టిన రోజున ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలుపుతూ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. మనిషి తనకు తాను సంస్కరించుకొని సమాజ పురోభివృద్ధికి పాటు పడే విధంగా ఉత్తమ వ్యక్తులను తీర్చి దిద్దేది ఉపాధ్యాయులే అని కొనియాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 60 లక్షల మంది పిల్లలు పాఠశాలల్లో చదువుకుంటున్నారని అందులో కేవలం 22 లక్షల మంది విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యాదిస్తున్నారని మిగిలిన వారంతా ప్రైవేటు పాఠశాలల్లో చదువుకుంటున్నారు అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో లక్షల రూపాయలు వసూలు చేసి అరకొర చదువులు చెబుతుంటే .. ఒక్క రూపాయి తీసుకోకుండా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను బోధించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు, వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి పాఠశాలలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఇటీవలే ఉపాధ్యాయ పదోన్నతులు కల్పించి బదిలీలు సైతం పారదర్శకంగా నిర్వహించడం జరిగిందన్నారు. తనకు వచ్చే 10 కోట్ల బడ్జెట్ తో పాటు సి.ఎస్.ఆర్ ఫండ్ సైతం విద్య, వైద్యానికే ఖర్చు చేయాలని జిల్లా కలెక్టర్ ను సూచించారు. ప్రభుత్వం తరపున అన్ని చేస్తున్నాం కాబట్టి ఉపాధ్యాయులు నిబద్ధత పని చేసి నాణ్యమైన విద్యను బోధించాలని కోరారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలని, విద్యార్థులకు ప్రేరణ కల్పించాల్సిందిగా సూచించారు. మధ్యతరగతి కుటుంబంలో లక్షల రూపాయలు వెచ్చించి ప్రైవేట్ విద్యాలయాల్లో పిల్లలను చదివించడం ద్వారా వారి ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొంత మంది విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అందువల్ల పిల్లలు వారి తల్లిదండ్రులలో తరచు సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. సమాజాన్ని సంస్కరించే వ్యక్తులుగా ఉపాధ్యాయులు నిలవాలని వారి అవసరాలు వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులు అప్పుడప్పుడు తమ కుటుంబ సభ్యులతో కలిసి విహార యాత్రలకు వెళ్లాలని తద్వారా తమ మనసుకు విశ్రాంతి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా.జి. చిన్నారెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టింది తమిళనాడులోని తిరుత్తనూర్‌లో అయిన

మిగతా 2లో

## మాగనూర్ నూతన యంపీడీవోగా రహ్మతుద్దీన్



**మాగనూర్ మేజర్ న్యూస్ :** మక్తల్ మండల ప్రజాపరిషత్ కార్యాల యంలో యంపీఓగా విధులు నిర్వహిస్తూ గురువారం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మాగనూరు యంపీడీవోగా పదవీ బాధ్యతలు తీసుకున్నాడు,ఈ సందర్భంగా యంపీడీవో మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే అధికారులను సమన్వయం చేస్తూ పరిష్కరిస్తానని అన్నారు.

## నేడే ఇంటర్మీడియట్ స్పాట్ కౌన్సిలింగ్ అడ్మిషన్లు - సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వి.పద్మ



**మక్తల్ మేజర్‌న్యూస్:** నియోజకవర్గం ఉట్కూరు మండలానికి చెందిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో 2024-2025 విద్యా సంవత్సరమునకు గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం యంపీసీ, సిజిటి మిగిలిపోయిన, ఖాళీగా ఉన్న 20 సీట్లకు గాను. నేడు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వి. పద్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అట్టి కౌన్సిలింగ్లో పాల్గొను విద్యార్థులు మార్చి 2024 తెలంగాణ యస్.యస్.సి బోర్డు నిర్వహించిన పబ్లిక్ పరీక్షలలో పాల్గొని ఉత్తీనులైన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఇన్చార్జి ప్రిన్సిపాల్ పద్మ తెలియజేశారు. ఖాళీల వివరాలు...2024బి25 విద్యా సంవత్సరంలో ఇంటర్ మొదటి సంవత్సరం ఖాళీలు యంపీసీ లో - ఎస్సీ క్యాస్ట్ విద్యార్థులకు -16 సీట్లు, సిజిటి ఎస్సీలో -04సీట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. సమర్పించవలసిన సర్టిఫికెట్స్ .....1) టి సి 2) బోనఫైడ్స్, 3) కుల ధ్రువ పత్రము, 4) ఇన్కమ్ సర్టిఫికెట్, 5) ఆధార్ కార్డు 6) పాస్ ఫోటో సైజ్ ఫోటోలు వంటి పై వాటన్నింటినీ తీసుకొని సకాలంలో మక్తల్ పట్టణంలోని నారాయణపేట క్రాస్ రోడ్ లోపల గురుకుల కళాశాలలో హాజరు కావాలని ఇన్చార్జి ప్రిన్సిపాల్ పి. పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకై ఫోన్ నెంబర్ 7995010627ను సంప్రదించాలని తెలిపారు.

## ఊట ఊరుతున్న ఇళ్లను పరిశీలించిన ప్రభుత్వ అధికారులు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ గ్రామం లో గల రిజర్వాయర్ కట్టకు సమీపంలో ఉన్న ఇళ్లల్లో నీటి ఊట రావడం జరుగుతుంది. ఇట్టి ఇళ్లను ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఈఈ కేశవ రావు మరియు రెడ్డి చర్ల శ్రీహరి రాజు ఆయా ఇళ్లను ప్రత్యేక దృష్టితో పరిశీలించడం జరిగింది. వారు బాధితులతో మాట్లాడుతూ నీటి వరద తగ్గిన తర్వాత నీటిమట్టని సంబంధిత అధికారులతో పరిశీలించి ప్రభుత్వపరంగా తగిన న్యాయం జరిగేలా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఈ మరియు ఏఈ టీచర్ బాలచంద్రయ్య, సలీం,పసుల రాజవర్ధన్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## మద్దూరు మండల నూతన ఎంపీడీవో గా బాధ్యతలు తీసుకున్న నరసింహారెడ్డి



**మద్దూరు మేజర్ న్యూస్ :** మద్దూర్ లో పని చేస్తున్నా జయరాములు నాయక్ గత కొన్ని రోజుల క్రితం సాదరణ బదిలీ లో నవాబ్ పేట కు బదిలీ కాగా నారాయణపేట జిల్లా పరిషత్ కార్యాలయం సూపర్డెంట్ గా విధులు నిర్వహిస్తూ గురువారం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మద్దూరు ఎంపీడీవో గా పదవీ బాధ్యతలు తీసుకున్నాడు.

# తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ బడులు

## - గురుపూజోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** తల్లిదండ్రులు జన్మని మాత్రమే ఇస్తారు కానీ మనిషిలోని మూఢత్వాన్ని తొలగించి మానవ జన్మకు సార్థకం చేసుకునే జ్ఞానాన్ని ఇచ్చేది గురువు మాత్రమే ప్రతిఫల పేక్షలేని ప్రేమతో శిష్యుడికి గురువిద్యను బోధిస్తాడు తన సర్వస్వం గురువుకే అంకితం చేస్తానంటాడు శిష్యుడు ఇది గురు శిష్యులు సంబంధం. మండల వ్యాప్తంగా గురుపూజోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు కస్తూర్బా గాంధీ పాఠశాలలో స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారత దేశ రెండవ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు ఉత్తమ సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠశాలలో ఉపాధ్యాయులను గౌరవిస్తూ వారు బోధిస్తున్న విద్యాభ్యాసాన్ని సక్రమంగా అభ్యసించాలని అన్నారు సి ఎస్ ఆర్ కార్యకలాపాల ద్వారా జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను సకల సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామన్నారు ఈ విద్యా సంవత్సరం జరిగే పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించాలని వారు కోరారు. అంతకుముందు బోయిన్పల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి భీమయ్య గౌడ్ కుటుంబాన్ని పరమర్శించి బిఎంసి కేంద్రంలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజు నాయక్ ఎంపీడీవో గీతాంజలి కేజీబీవీ ప్రిన్సిపల్ కవిత. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి మాజీ ఎంపిటిసి మహమ్మద్ గౌస్ నాయకులు సాయిలు, అశోక్. ఉస్మాన్. మల్లికార్జున్రెడ్డి జహీర్ ఆయా గ్రామాలను మీరు చేసిన నాయకులు కార్యకర్తలు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి -ముఖ్యఅతిథిగా ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల





**నారాయణపేట మేజర్ న్యూస్:** ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే వారి వృత్తికి గౌరవమని జిల్లా ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల అన్నారు. గురువారం రెవిన్యూ డివిజనల్ అధికారి సమావేశం హాల్లో మాజీ ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవంలో ట్రైనీ కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిని వెలిగించి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ ప్రశంసనీయమని అన్నారు. తాను ఈ స్థాయికి చేరుకున్నానంటే ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉందని ఆమె కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందేశం వినిపించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి అభినందనలు తెలిపారు. బిఈఓ అబ్దుల్ ఘని మాట్లాడితే సమాజాన్ని మార్చే శక్తి ఉపాధ్యాయులలో ఉందని అన్నారు. ఉపాధ్యాయులుగా పనిచేసే ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని అభినందించారు. డి ఆర్ డి ఓ మొగులప్ప మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో బాధ్యత కలిగినదని తెలిపారు. సమాజానికి దిక్సూచి లాంటి ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలవాలన్నారు. ఏ.ఎం.ఓ మాట్లాడుతూ 90 మంది హెల్ప్ టీచర్లను నియమించుకున్నామని, 284 మంది అకాడమిక్ ఇన్స్ట్రక్టర్లను నియమించుకోవడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ల సూచనలు మేరకు జిల్లాలో ఉత్తీర్ణత శాతం పెంచామని తెలిపారు. ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులని వారు ప్రతి రోజు కొత్త విషయాలు బోధిస్తారని తెలిపారు. ఎస్ ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 44 మంది ఉపాధ్యాయులకు మొమెంటు శాలువాతో ట్రైనీ కలెక్టర్ డీఈవో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి %ఎం% అబ్దుల్ ఘాని,డి. పి. ఆర్. ఓ. రషీద్,సెక్టోరల్ అధికారులు శ్రీనివాస్,విద్యాసాగర్ , రాజేందర్ కుమార్ పద్మ నళిని, నాగార్జున ,ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకుందాం : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణంలో రాబోయే వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకుని అందరికీ ఆదర్శంగా నిలుద్దామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. పట్టణంలోని వట్టం రవి కన్వెన్షన్ హల్ లో సీఐ చంద్రశేఖర్,యస్.ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతి సమావేశంలో ఎమ్మెల్యే తోపాటు బీజేపీ రాష్ట్ర నాయకులు బి.కొండయ్య, బీఆర్ యస్ నియోజకవర్గ నాయకులు రాజుల ఆశిరెడ్డి,ధార్మిక సంస్థల ప్రతినిధులు, మైనార్టీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మక్తల్ పట్టణంలో మతాల కతీతంగా హిందూ ముస్లిం సోదరులు కలిసిమెలిసి పండుగలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. తాను సైతం చిన్నతనంలో వినాయక ఉత్సవాల సమయంలో చందాల కోసం తిరిగానని గుర్తు చేసుకున్నారు. వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకుందామని, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా ఉత్సవాలు జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ అందజేస్తున్నామని, వారికి ఎలాంటి సమస్యలు వచ్చినా నాయకులు అందరము అండగా ఉంటామని తెలిపారు. నిమజ్జనం సమయంలో సైతం ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖకు సూచించారు. బిజెపి నాయకులు బి కొండయ్య మాట్లాడుతూ ఉమామహేశ్వర ఆలయంలో చతుర్దశి రోజుని నిమజ్జనం పూర్తి చేస్తామని, అదే ఆనవాయితీని కొనసాగించాలని పిలుపునిచ్చారు. వినాయక ఉత్సవాల విశిష్టతను వివరించడంతోపాటు పూర్తి సాంప్రదాయబద్ధంగా ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు. బిఆర్ యస్ నాయకులు రాజుల ఆశిరెడ్డి మాట్లాడుతూ... వినాయక ఉత్సవాలు సజావుగా జరిగేందుకు తమ వంతు సహకారం అందిస్తామని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో రమేష్, నేతలు చంద్రకాంత్ గౌడ్, గణేష్ కుమార్ ,రవికుమార్, బాల్చేడ్ మల్లికార్జున్, రాజశేఖర్ రెడ్డి, కల్లూరి నాగప్ప, సత్యనారాయణ గౌడ్ , అన్వర్ హుస్సేన్ ,శంషుద్దీన్, గణేష్ మండపాల నిర్వాహకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మన తెలుగువాడు అని గర్వంగా చెప్పుకొచ్చారు. ఒక నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన సర్వేపల్లి కష్టపడి చదివి ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకున్నారన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక ఉపరాష్ట్రపతి గాను రెండవ రాష్ట్రపతి గాను పనిచేశారని కొనియాడారు. ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణన్ స్ఫూర్తిగా తీసుకోవాలని తమ వృత్తికి న్యాయం చేస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. పిల్లలు తమ ఉపాధ్యాయులను అనుకరిస్తారని అందువల్ల ఉపాధ్యాయులు ఉత్తములుగా ఉంటూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. వనపర్తి జిల్లాను విద్యలో అగ్రభాగాన నిలిపేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తుందని ఉపాధ్యాయులకు సమాజాన్ని తీర్చిదిద్దే గొప్ప అవకాశం ఉన్నందున దానిని సద్వినియోగం చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని జిల్లాలో అమ్మ





ఆదర్శ పాఠశాల కింద దాదాపు 500 పాఠశాలకు 13.50 కోట్ల నిధులతో మౌలిక వసతులు కల్పించిందన్నారు. ఉపాధ్యాయుల నుండి సమాజం ఎంతో ఆశిస్తుందని విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. తమ గురుతర బాధ్యతలను విస్మరించకుండా విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని విద్యార్థులకు పాఠాలు భట్టి పట్టేవిధంగా కాకుండా అర్థం అయ్యే విధంగా బోధించాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు దేశానికి వెన్నెముక లాంటి వారని ఉత్తమ సమాజాన్ని నిర్మించే బాధ్యత ఉపాధ్యులదేనని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.అనంతరం జిల్లా నుండి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 52 మంది ఉపాధ్యాయులను మంత్రి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, జిల్లా కలెక్టర్ శాలువాలు, మెమోంటోలతో సన్మానం చేశారు.జిల్లా విద్యాశాఖ అధికారి గోవింద రాజులు, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పి. మహేష్, మోటివేటర్ భాస్కర్ గుప్త, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి మహిళలకు చిన్నారులకు ఉచితంగా కోలాటంలో శిక్షణ

### - శిక్షణ ఇచ్చిన మాస్టర్ను సన్మానించిన సంఘం నేతలు



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి మహిళలకు, చిన్నారులకు ఉచితంగా కోలాటం, దాండియాలో శిక్షణనిచ్చిన కోలాటం మాస్టారు కర్నాటి నవీన్ ను గురువారం పద్మశాలి సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. 44 వ నూలు పూర్ణిమ ఊరేగింపు కార్యక్రమం విజయవంతం కావడంలో కోలాటం మాస్టర్ ఎంతో కృషి చేశారన్నారు. సంఘం ఆధ్వర్యంలో కోలాటం మాస్టర్‌ను ప్రత్యేకంగా శాలువా కప్పి మెమెంటోతో సన్మానించారు. ఈ సందర్భంగా కోలాటం మాస్టర్ నవీన్ మాట్లాడుతూ భక్త మార్కండేయ శివాలయంలో జరిగే ప్రతి ఉత్సవ కార్యక్రమాలల్లో మంచి ప్రదర్శన ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు పులిజాల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కోట కిషోర్, వనం పర్వతాలు, కర్నాటి నిర్మల, మ్యాకల సత్యనారాయణ, చిలువేరు శ్రావణి, దాసుపత్రి శకుంతల, రంగ రాజు, శ్రీనివాసులు, సాక వెంకటేష్ లు పాల్గొన్నారు.

## తుమ్మలపల్లిలో వైద్య శిబిరం



**వంగూరు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో గురువారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అనంతరం గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మ ఏఎన్ఎంలు చంద్రకళ భాగ్యలక్ష్మి ఆశా కార్యకర్తలు పార్వతమ్మ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో మిలాద్ ఉన్ నభి ముబారక్ సందర్భంగా గురువారం జమా మసీద్ వద్ద రక్తదాన శిబిరంను ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసు, మసీద్ కమిటీ అధ్యక్షులు సిద్ధిక్ దర్గా కమిటీ అధ్యక్షులు రఫీ, ఖాదర్ కోతక్ ఇతర ముస్లిం మైనార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవ అంగన్వాడి కేంద్రంలో గృహా సందర్శన కార్యక్రమం



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ఫాషన్ అభియాన్ లో భాగంగా ఈ నెల సెప్టెంబర్ 1 నుండి 30 వరకు జరుగు పోషణ మాసంలో గురువారం నాడు అచ్చంపేట పట్టణంలోని టంగాపూర్ కాలనీలోని 10వ అంగవాడి కేంద్రం పరిధిలో గృహ సందర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ అమృత మాట్లాడుతూ పోషణ లోపం ఉన్న పిల్లలకు పౌష్టికాహారం ఇవ్వాలని, ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అంగన్వాడి కేంద్రంలో లభించు గుడ్లు బాలామృతం క్రమం తప్పకుండా పిల్లలకు ఇవ్వాలని వారు సూచించారు. చిన్నారికి ఆరోగ్యపరంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తల్లి హారికకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సంధ్య, భారతి, సుగుణ, చంద్రకళ,విజయ తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం : ఐసిడిఎస్ సిడిపిఓ దమయంతి



**లింగాల,మేజర్ న్యూస్ :** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం, మాత శిశు సంరక్షణ లక్ష్యంగా ప్రభుత్వం ప్రతి సంవత్సరం పోషణ మాసం- ఆరోగ్య సంరక్షణ ముఖ్యం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దని సమతుల్య ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఐసిడిఎస్ సిడిపిఓ దమయంతి అన్నారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా గురువారం రాయవరం, ధారారం గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించిన కార్యక్రమంలో సిడిపిఓ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పోషణ మాసంలో గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో పోషకాహారం పై అవగాహన, చిన్నారులకు అన్నప్రాసన, సీమంతాలు అక్షరాభ్యాసం, గర్భిణీల నమోదు తో పాటు ఆరోగ్య పరీక్షలు చేపడుతు న్నట్లు వెల్లడించారు. చిరు ధాన్యాలు, పండ్లు, కూర గాయలను ఆహారంలో ప్రతిరోజు ఉండేలా చూసు కుంటే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని అన్నారు. సీజన్లో లో దొరికే పండ్లను రోజు తినే ఆహారంతో పాటు తీసుకోవాలని సూచించారు. సమతుల్య ఆహారం ఆకుకూరల ప్రాధాన్యత గురించి వివరించారు. రాగులు, సజ్జలు, శనగలు, బెబ్బర్లు, కొర్రలు, అరిగెలు, జొన్నలు,ఉలవలు, పెసర్లు వంటలో వాడాలని ఆమె పేర్కొన్నారు. పిల్లల సంరక్షణ లో తల్లులు ప్రత్యేక జాగ్రత్తలు వహించాలని సూచించారు. ప్రీస్కూల్ వయస్సు రాగానే పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. దారారం గ్రామంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగ పరుచుకుంటూ అంగన్వాడి కేంద్రాలను బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు విజయలక్ష్మి, గిరిజ, వైద్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యసాధన కోసం చదవాలి

### - వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మాధవరెడ్డి



**వెల్దండ. మేజర్ న్యూస్ :** విద్యార్థులు ప్రతి ఒక్కరు ఉన్నత లక్ష్యం ఎంపిక చేసుకొని లక్ష్యసాధన కోసం చదువులలో ముందుకు సాగాలని వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మాధవరెడ్డి అన్నారు. గురువారం వెల్దన్న మండల కేంద్రంలోని వందేమాతరం ఫౌండేషన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మాధవరెడ్డి మాట్లాడుతూ. విద్యార్థులు నేటి సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు గురువులు నేర్పిన విద్యను అభ్యసిస్తూ సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. సమ సమాజ నిర్మాతలు విద్యార్థులే కాబట్టి ఆ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే గురువుల సైతం క్రమశిక్షణతో విద్యార్థుల శ్రేయస్సు కోసం పనిచేయాలన్నారు. అంతకుముందు ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సూపర్లను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోపాలరావు. ఇక్రిసాట్ రిటైర్డ్ సైంటిస్ట్ ప్రసాద్. అధ్యాపకులు విజయలక్ష్మి. ప్రవీణ. శివ ప్రసాద్. రమేష్ .కిరణ్ . షణ్ముఖ రెడ్డి. నవీన్, అంజమ్మ .ఉస్సేన్. భారత్, శంకర్ తదితరలు పాల్గొన్నారు.

## జ్వర పీడితులు ఆసుపత్రిలో ఉచితంగా ఆరోగ్యసేవలు పొందాలి

### - ప్రత్యేక పర్యవేక్షణలో జ్వర పీడితుల వివరాల సేకరణ - బిజినేపల్లి వైద్యాధికారి డాక్టర్ ఎం. శివకుమార్



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** కాలనుగుణంగా గ్రామాలలో విస్తరిస్తున్న చిరు వ్యాధులు, జరపీడుతుల వివరాలను అన్ని గ్రామాలలో వైద్య ఆరోగ్య సిబ్బంది ద్వారా సేకరిస్తున్నామని,అవసరమైన రోగులకు ప్రత్యేక వైద్య ఆరోగ్య చికిత్సలు అందిస్తున్నామని బిజినేపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ ఎం.శివకుమార్ అన్నారు.గురువారం నాడు మండల పరిధిలోని పోలేపల్లి,మహాదేవునిపెట్, పోలేపల్లితండాల్లో నిర్వహిస్తున్న జ్వర పీడితుల వివరాల సేకరణను ప్రత్యేకంగా పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలతో ఇంటింటా ప్రత్యేక సర్వే నిర్వహిస్తున్నామని, జ్వరపీడుతుల వివరాలు సేకరించిఅవసరమైన వారికి చికిత్సలు వెంటనే అందిస్తున్నామన్నారు.రోగులు ఆసుపత్రి సేవలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.ప్రభుత్వం తెలంగాణ డయాగ్నస్టిక్ ల్యాబ్ ద్వారా ఉచితంగా మలేరియా,చికున్ గునియా,డెంగ్యూ, థైరాయిడ్,లివర్ ఫంక్షన్ టెస్ట్, రీనల్ ఫంక్షన్ టెస్ట్, అధునాతమైన ల్యాబ్ సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు వచ్చే సమయంలో ఆధార్ కార్డ్ సెల్,నెంబర్ తో రావాలని ఆయన సూచించారు. గ్రామాలలో దోమలు పుట్టకుండా పుట్టకుండా లార్వాతో ఇంటింటా అవగాహన కల్పిస్తున్నామని, నీటిలోని నేటి తోక పురుగులు, రేపటి దోమలు ఆయన అన్నారు.ప్రతి కుటుంబము వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు ఇంటి పరిసరాలు చుట్టు తప్పనిసరిగా పరిసరాల శుభ్రత పాటించాలని ఆయన సూచించారు. వర్షాకాల సమయంలో త్రాగునీటిని మరగకాచి, చల్లార్చి, వడపోసి తాగాలని అన్నారు.రోగులకు మెరుగైన చికిత్సలు,ఆసుపత్రిలో అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తీర్ణ అధికారి రమేశ్ కుమార్,పర్యవేక్షకులు గంగ,తామర,అశోక్ కుమార్,ఆరోగ్య కార్యకర్తలు బేబీ ఉమా,రషీదోద్దీన్, రామాలింగమ్మ, శ్వేత మీనా,మంగ,ఏస్. ఆంజనేయులు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి : సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కే గీత



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో ని వివిధ వార్డులలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పొంగిపొర్లుతున్న ప్రాంతాలను గురువారంపరిశీలించడం జరిగింది . సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కే గీత మాట్లాడుతూ టౌన్ లో వేసినటువంటి అండర్ గ్రౌండ్ పైపులలో పేరుకుపోయి చెత్తాచెదారంతో డ్రైనేజీ పైపులని నుండి ఆ నీరంతా బయటకు రావడం ఇళ్ల పరిసర ప్రాంతాల్లో దుర్గంధం వెదజల్లుతూ పరిసర ప్రాంత ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఈ పరిస్థితిపై సంబంధిత కాంట్రాక్టర్కు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు వస్తున్నటువంటి వర్షాలతో డ్రైనేజీ పొంగిపొర్లుతున్నడు తో ప్రజల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అండర్ డ్రైనేజీ వ్యవస్థను రిపేర్ చేయించి పరిసర ప్రాంతాలు ప్రజలను రోగాల బారి నుండి కాపాడాలని ఆమె విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ సిపిఎం మాజీ ఎంపీటీసీ యాదయ్య మల్లయ్య వెంకస్వామి కాలనీవాసులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ అంబ భవానీ మాత అమ్మవారి ఆలయ శిఖర నిర్మాణం కోసం విరాళం అందజేత



**మదనాపురం (కొత్తకోట ), మేజర్ న్యూస్ :** కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ అంబ భవాని ఆలయ శిఖరం నిర్మాణం కోసం రూ.6600 అర్చకులకు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట , మదనాపురం ఉమ్మడి మండలాల రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు అధ్యక్షులు దేశి పెంటన్న, కురుమూర్తి, వెంకటన్న గౌడ్, పండ్ల భాస్కర్, రామచంద్ర రెడ్డి, ప్రేంకుమార్, ఈశ్వర్ , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు బాలింతలు సమతుల్య ఆహారం తీసుకోవాలి : అంగన్వాడీ టీచర్ పద్మ



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** గర్భిణీలు పిల్లలు బాలింతలు పోషక విలువలు గల సమతుల్య ఆహారం తీసుకోవాలని అంగన్వాడి టీచర్ పద్మ కోరారు పోషకాహార మహోత్సవాల సందర్భంగా గురువారం మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లో పోషకాహార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గర్భిణీలను బాలింతలను చిన్నారులను సమావేశపరిచి పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలని అవగాహన కల్పించారు ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ పద్మ మాట్లాడుతూ సీజన్లో దొరికే పండ్లు తప్పనిసరిగా తీసుకోవాలని గర్భిణీ స్త్రీలు సమతుల్యఆహారం తీసుకోవడం వలన పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా జన్మిస్తుందని అన్నారు ఆరు నెలల తర్వాత అంగన్వాడీలో ఇచ్చే బాలామృతాన్ని ఆరు నెలల బిడ్డలకు అందజేయాలని సూచించారు బాలామృతం చిన్నపిల్లలకు వారి ఎదుగుదలకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు.

## గురువారం మండల ఎంపీడీవోగా బాధ్యతల స్వీకరించిన కె వెంకటయ్య



**అమ్రాబాద్ మేజర్న్యూస్:** గత నెల రోజుల క్రితం పదరా మండల పంచాయతీ అధికారిగా బదిలీ కాబడి పంచాయతీ రాజ్ కమిషనర్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు మరియు జిల్లా కలెక్టర్ సీఈఓ ఉత్తర్వుల ప్రకారం ఈరోజు అమ్రాబాద్ మండలం ఎంపీడీవోగా బాధ్యతలు కే వెంకటయ్య స్వీకరించడం జరిగినది ఉద్యోగ నిర్వహణలో భాగంగా అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ స్థానిక అధికారులతో కలిసి గ్రామాలలో ఉండే సమస్యలను మరియు ప్రజల యొక్క సమస్యలను అందుబాటులో ఉండి వెంటనే చేపట్టుటకు చర్యలు తీసుకోబడునని అదేవిధంగా మండల పరిధిలోని అందరు ప్రజా ప్రతినిధుల ప్రజల యువకుల మహిళల సహకారంతో మరియు పత్రికా సోదరుల సహకారంతో ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తానని తెలియజేయడం జరుగుతుంది.

## నష్టపరిహారం అందించి ఆదుకోవాలి




**వంగూరు మేజర్ న్యూస్ :** ఇటీవల కురిసిన వర్షాలకు జరిగిన నష్టానికి పరిహారం అందించి ఆదుకోవాలని గురువారం జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు చింతా ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు వేసిన పంటలు నీటిలో మునిగిపోయాయని అదేవిధంగా గ్రామాలలో ఇండ్లు కూలీ నేలమట్టం అయ్యాయని అన్నారు. ఇతరుల ఇండ్లలో తలదాచుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులకు ఎకరాకి 25వేల చొప్పున అందించాలని అదేవిధంగా కూలిన ఇళ్లకు పరిహారం అందించి ఆదుకోవాలని ఆయన కోరారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ వెంకటరమణకు వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బాలస్వామి మీసాల వెంకటయ్య ఆంజనేయులు పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మీ జీతాలు రైతుల కోసం ఇవ్వండి

### - బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్రఉపాధ్యక్షులు యం.బి. బాలకృష్ణ

**జడ్చర్ల మేజర్ న్యూస్ :** ఎంపీ, ఎమ్మెల్యేలు తమ నాలుగు నెలల వేతనాలను రైతుల కోసం ప్రభుత్వానికి ఇవ్వాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు యం.బి.బాలకృష్ణ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈసంవత్సరం మొదట్లో రైతులకు వర్షాలు సకాలంలో రాక వేసిన విత్తనాలు ఎండి పోయి కొంత నష్టం కలిగిందన్నారు. ఇప్పుడేమో వారం పది రోజుల నుండి ఎడతెరిపి లేని వర్షం వల్ల పంటలు పూర్తిగా నాశనం అయ్యాయని అన్నారు .రైతులు మలి పంటలు వేయాలని, లేకపోతే మనుషులకు తినడానికి అన్నమే కాదు గడ్డి కూడా దొరకదని అభిప్రాయపడ్డారు. సీఎం,రాజకీయ నాయలు బాగా ఆలోచించాలన్నారు. రైతులు వేసిన పంటకు నష్ట పరిహారంగా ఎంపీలు ఎమ్మెల్యేలు తమ నాలుగు నెలల వేతనాలు ప్రభుత్వానికి ఇవ్వాలని కోరారు. వ్యవసాయ దారులకు పరిహారం కాకుండా ఉచిత విత్తనాలు, ఎరువులు, మందులు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ప్రస్తుత పరిస్థితుల్లో స్వార్థ రాజకీయాలు మాని రైతుల సంక్షేమానికి పాటుపడాలని, రైతులకు భరోసా ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరారు.

# మద్దిమడుగు దేవాలయ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత

### - పాలకమండలి సభ్యుల పదవి ప్రమాణస్వీకారంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ







**పదర, మేజర్ న్యూస్ :** పదర మండల పరిధిలోని మద్దిమడుగు శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం నాడు ఆలయ పాలకమండలి చైర్మన్ సభ్యుల పదవి ప్రమాణ స్వీకారం జరిగింది, ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరైనారు, ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి రంగాచారి, అర్చకులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు ఆలయ మర్యాదలతో డప్పు వాయిద్యాల మధ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, అనంతరం ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు, అదేవిధంగా ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు, అనంతరం దేవాలయ ధర్మాదాయ శాఖ డివిజన్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరి ఆలయ నూతన కమిటీ చైర్మన్ దేశవత్ రాములు పాలకమండలి సభ్యుల చేత పదవి ప్రమాణ స్వీకారం చేయించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తానని, అదేవిధంగా కృష్ణానది బ్రిడ్జి, సాగునీరు, పర్యాటక కేంద్రంగా ఏర్పాటుచేసి అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాములు, అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, గోపాల్ రెడ్డి, హరి నారాయణ గౌడ్, బాల్ లింగం గౌడ్, ముక్రం ఖాన్, తిరుమలయ్య, నరహరి, చిన్న చంద్రయ్య, లింగం, మల్లికార్జున్, అంజి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 13 సెప్టెంబర్ నుంచి ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల




**నవాబుపేట్ మేజర్న్యూస్:** తెలంగాణ ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో 13సెప్టెంబర్ 2024 నుంచి ప్రతి గ్రామపంచాయతీ నోటీసు బోర్డులో సవరించిన వార్డుల వారి ఎన్నికల జాబితా అందరికీ అందుబాటులో ఉంచుతారు.ఓటర్లు ప్రస్తుతం ఏవార్డులో అయితే నివాసం ఉంటున్నారో ఆ ప్రకారంగా ఓటర్ల జాబితాను తయారు చేయడం జరిగింది.ఒకవేళ తాము నివాసముంటున్న వార్డు పరిధిలో వారి పేరు లేనట్లయితే 14 సెప్టెంబర్ నుంచి 21సెప్టెంబర్2024 వరకు వారి అభ్యంతరాలను ఆగ్రామ పంచాయతీ కార్యదర్శికి వ్రాతపూర్వకంగా ఇవ్వాలి అభ్యంతరాలను 26 సెప్టెంబర్ వరకు పరిశీలించి 28 సెప్టెంబర్ సరిచేసిన జాబితాను అందుబాటులో ఉంచుతారు ఈ ఓటర్ల ముసాయిదా జాబితా పై జిల్లాస్థాయిలో అన్ని రాజకీయ పార్టీలతో సలహా సూచన సమావేశం 18 సెప్టెంబర్ జిల్లాలో ఉంటుంది.మండల స్థాయి అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం ఎంపీడీవో కార్యాలయంలో 19 సెప్టెంబర్ ఉంటుందని నవాబుపేట్ ఎంపీడీవో జయరాం నాయక్ తెలపడం జరిగింది.

## సీనియర్ అసిస్టెంట్ అమీర్ బదిలీ



**నవాబుపేట్ మేజర్న్యూస్:** నవాబుపేట్ తహసిల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ గా రెండు సంవత్సరాలుగా సేవలందించిన అమీర్ బదిలీపై మహబూబ్నగర్ అర్బన్కు వెళుతున్నందుకు నవాబుపేట్ తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోల్ సమావేశంలో తహసిల్దార్ నాన్య నాయక్ మాట్లాడుతూ అమీర్ చాలా మృదుభాషి సౌమ్యుడు ప్రజలు ఏలాంటి సమస్యలపై కార్యాలయానికి వచ్చిన ఓపికతో ప్రజలకు తన అమూల్యమైన సేవలను అందించారని కార్యాలయంలో సహఉద్యోగులతో చాలా సత్సంబంధాలను కలిగి ఉన్నారని అమీర్ లాంటి మంచి వ్యక్తి బదిలీపై వెళ్లడం మన కార్యాలయానికి తీరని లోటు అని,ఇప్పుడు బదిలీపై వెళ్లే కార్యాలయంలో కూడా మంచి పేరు తెచ్చుకుని ఉన్నత స్థాయిలో అమీర్ ను చూడాలని అన్నారు. అమీర్ మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్నాను మన కార్యాలయంలో అందరితో నాకు చాలా విడదీయరాని అనుబంధముందని, తహసిల్దార్ నాన్య నాయక్ నావిధి నిర్వహణలో చాలా సహాయ సహకారాలు అందించారని కృతజ్ఞతలు తెలిపారు,కార్యాలయంలో ప్రతి ఒక్కరూ తనకు విధి నిర్వహణలో సహకరించారని కార్యాలయం సహ ఉద్యోగులందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిటి గాయత్రి, ఎఆర్ఐ గాయత్రి,ఎంఆర్ఐ కిరణ్ కుమార్ జూనియర్ అసిస్టెంట్ వెంకటయ్య రికార్డు అసిస్టెంట్ బుచ్చయ్య,భీమయ్య, కృష్ణయ్య కంప్యూటర్ ఆపరేటర్ బాల్ రాజ్,గోపాల్ తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై గోడపత్రిక విడుదల



**పాలమూరు మేజర్ న్యూస్ :** ప్రమోషన్ల విషయంలో తమకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన గోడపత్రికను గురువారం ఆ సంఘం నాయకులు విడుదల చేశారు. జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయం ఎదురుగా జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యదర్శి గంగాధర్ మాట్లాడారు. విద్యుత్ సంస్థ యాజమాన్యాలు ఇచ్చిన టి ఓ ఓ - 954, ఎన్ ఓ ఓ - 37, ఎస్ టిఓఓ- 101, టీజీఓఓ- 62 ఆర్డర్లను వెంటనే రద్దు చేయాలని పెద్ద ఎత్తున నినదించారు. కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ బీచుపల్లి, డిఈటి చంద్రమౌళి,జిల్లా నాయకులు నారాయణ, తిరుపతయ్య, వెంకట్ రాములు డివిజన్ కార్యదర్శి రామకృష్ణ, మధు, మహిళ ఉద్యోగులు పాల్గొని గోడ పత్రిక ను విడుదల చేసారు.

## కమిషనర్ను సరెండర్ చేస్తూ అదనపు కలెక్టర్కు వినతి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి మున్సిపల్ కమిషనర్గా విధులు నిర్వహిస్తున్న పూర్ణచందర్ను కౌన్సిల్ సభ్యులు సిడిఎంఏకు సరెండర్ చేశారు. గురువారం వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మెజారిటీ కౌన్సిల్ సభ్యులు మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ ప్రజా సమస్యలపై స్పందించడం లేదని, ఎప్పుడు మున్సిపల్ కార్యాలయానికి వస్తున్నారో.. ఎప్పుడు వెళుతున్నారో కూడా ఎవరికీ తెలియడం లేదని, సమస్యలు వివరించడానికి ఫోన్ చేసిన అందుబాటులోకి రావడం లేదని, నిత్యం కలెక్టర్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తే ప్రజా సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని, కమిషనర్ పూర్ణచందర్ తీరు ఏమాత్రం కౌన్సిల్ సభ్యులకు ఆమోదయోగ్యంగా లేదని తెలియజేస్తూ సిడిఎం కు సరెండర్ చేశారు. అందుకు సంబంధించిన కౌన్సిల్ సభ్యుల సంతకాలతో కూడిన లెటర్ ను జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) సంచిత్ గంగ్వార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, కౌన్సిల్ సభ్యులు బాపనిపల్లి వెంకటేష్, చీర్ల సత్యం , నక్క రాములు, జంపన్న యాదవ్, భాషా నాయక్, నాయకులుశరవంద తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాటమయ్య బోనాలు



**వెల్దండ. మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని బైరాపూర్ గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన కాటమయ్య బోనాల కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ కులస్తుల ఆధ్వర్యంలో కాటమయ్యకు నైవేద్యాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దార్ల కుమార్ . ఉప సర్పంచ్ రమేష్ గౌడ్. మాజి వార్డు సభ్యులు శ్రీశైలం గౌడ్. మెండె మల్లేష్ యాదవ్ . గ్రామస్థులు కోటయ్య. కొండల్. సత్యం. రమేష్ యాదవ్ . తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తు చేసుకుంటే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఇచ్చే విధానానికి స్వస్తి పలకాలి : టీఎస్ యుటిఎఫ్

**పాలమూరు మేజర్ న్యూస్ :** దరఖాస్తు చేసుకుంటే ఉపాధ్యాయులకు అవార్డు ఇచ్చే విధానానికి ప్రభుత్వం స్వస్తి పలకాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్ రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం (సెప్టెంబర్ ఐదు) పురస్కరించుకొని ఇచ్చే జిల్లా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక కావాలంటే ఉపాధ్యాయుడు తాను చేసిన పనులను, బోధనా విధానాన్ని ప్రభుత్వానికి దరఖాస్తు రూపంలో సమర్పించుకుంటేనే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ఇవ్వడం సరైన విధానం కాదని తెలిపారు.ఆత్మాభిమానం ఉన్న ఉపాధ్యాయులు ఎవరు కూడా తాను మంచి పని చేశాను, మంచిగా బోధించాను కాబట్టి నాకు అవార్డు ఇవ్వండి అని దరఖాస్తు చేసుకోరని పేర్కొన్నారు. ప్రభుత్వమే విద్యాశాఖ ద్వారా కమిటీ ఏర్పాటు చేసి ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేయాలని వారు ప్రకటనలో డిమాండ్ చేశారు.

## ముమ్మరంగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ శ్రేణులు గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు క్యామ భాస్కర్, బిజెపి జిల్లా నాయకులు మేర్వ రాజు, నరాల నారాయణ, ఎస్. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బిజెపి పార్టీ లో కొత్తగా చేర్చుకునేందుకుగాను సభ్యత్వాలను ఇచ్చుటకు యువకులకు అవగాహన కల్పిస్తూ ప్రచారం చేశారు. పట్టణంలో ప్రతి ఇంటింటికి తిరుగుతూ బిజెపి బలోపేతంకై భారతదేశం బాగుండాలి, దేశం అభివృద్ధి చెందాలంటే బిజెపి పార్టీలో సభ్యత్వాన్ని తీసుకోవాలని నినాదంతో ముమ్మరంగా ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీనివాస్ యాదవ్, మేర్వ అనిల్ కుమార్, శ్రీనివాసులు, భీంసేన్, టైలర్ నరసింహ, అర్జున్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టెండర్ల ద్వారా కోటి 11 లక్షల ఆదాయం
## - లడ్డు ప్రసాదం పులిహోర, తలనీలాల సేకరణ టెండర్ల వాయిదా



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్:** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు కార్తీక మాసంలో ప్రారంభం కానున్నాయి .స్వామివారి బ్రహ్మోత్సవాలలో వివిధ వ్యాపారాలు నిర్వహించుకునేందుకు గాను గురువారం జాతర మైదానంలోని అన్నదాన సత్రంలో ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో టెండర్ల ప్రక్రియను నిర్వహించారు.కొబ్బరికాయల టెండర్ ను 56 లక్షల 20 వేలకు, పూజా సామాగ్రి 20 లక్షల 40 వేలు, టెంకాయ చిప్పల సేకరణ 4 లక్షలు, విద్యుత్ లైటింగ్ 10 లక్షల 75 వేలు ,రంగులరాట్నం 20 లక్షలకు హెచ్చు పాట పాడి టెండర్ దారులు దక్కించుకున్నారు.లడ్డు ప్రసాదం పులిహోర, తలనీలాల సేకరణ టెండర్లు వాయిదా పడ్డట్టు ఆలయ ఈవో తెలిపారు.గురువారం నిర్వహించిన టెండర్ల ద్వారా ఒక కోటి 11 లక్షల 35 వేలు ఆదాయం దేవస్థానం కు రావడం జరిగిందన్నారు.గత సంవత్సరానికి పోల్చితే ఈసారి 6 లక్షల 97 వేలు అధిక ఆదాయం రావడం జరిగిందని ఆయన తెలిపారు.మిగతా రెండు టెండర్లను త్వరలో తేదీలను నిర్ణయించి ప్రకటిస్తామని ఆలయ ఈవో మహేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో భక్తులు గోవర్ధన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి ,వెంకటేశ్వర రెడ్డి, ఆలయ సిబ్బంది, టెండర్ దారులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులే విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే మేధావులు

### - ఎక్సైజ్ ప్రోహిబిషన్, టూరిజం, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖామంత్రిజూపల్లి కృష్ణారావు



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** అధ్యాపకులు భావిభారత పౌరులైన విద్యార్థులకు బంగారు భవిష్యత్తును చూపించాలని అధ్యాపకులను ఉద్దేశించి రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావుఅన్నారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మ దినం అయిన సెప్టెంబర్ 5 గురువారం జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రానికి దగ్గరలో వున్న తేజ కన్వెన్షన్, ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి,తో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడం జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి, వందేమాతర గీతం ఆలాపనతో కార్యక్రమాన్ని ప్రాంభించారు. మంత్రి ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగిస్తూ సర్వే పల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి హొదా లో పని చేశారని వారి పుట్టిన రోజున ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలుపుతూ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా జిల్లాలోని 58 మంది ఉపాధ్యాయులను మంత్రి, కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఉత్తమ ఉపాధ్యాయులకు మెమెంటో, శాలువా తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు, జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం





**మహబూబ్నగర్ మేజర్ న్యూస్:** మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ రాజేంద్రనగర్ మరియు శాషా హబ్‌గుట్ట బ్రాంచ్‌లో గురువారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఇందులో భాగంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మొహమ్మద్ ముస్తఫా మరియు మహమ్మద్ ఎజాజ్ అలీ విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు తనలో ఉన్న నైపుణ్యాలను సారిస్తూ భవిష్యత్తులో కూడా ఉత్తమమైన ఉపాధ్యాయులుగా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులను కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల, డైరెక్టర్ మరియు ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు నూతన గదులను ఏర్పాటు చేయండి, కలెక్టర్ ఆదేశాలను పాటించాలి : తాసిల్దార్ మంజుల



**అలంపూర్ మేజర్ న్యూస్:** అష్టదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలకు వచ్చే భక్తులు కొరకై పుష్కర ఘాటు నందు ఉన్న పాత కి మార్చుకోను గార్లను తొలగించి నూతనంగా బస్సులు మార్చుకొని ధరలను ఏర్పాటు చేయాలని రోజు తాసిల్దార్ మంజుల ఆలయ ఈవో పురేందర్ కుమార్కు సూచించారు. గురువారం రోజు తాసిల్దార్ మంజుల పుష్కర ఘాట్ లోన ఉన్న గదులను ఆలయ ఈవో తో కలిసి వాటిని పరిశీలించారు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ ఆదేశాల మేరకు పుష్కర ఘాట్ లో ఏర్పాటు చేసిన పాత గదులను తొలగించాలని గత కొన్ని రోజుల క్రితం కలెక్టర్ విస్తృత పర్యటనల భాగంగా పుష్కర ఘాటులోని ఉన్న గదులను పరిశీలించి వాటిని తొలగించాలని ఆదేశాలు ఇవ్వడంతో తాసిల్దార్ పాత గదులను పరిశీలించడం జరిగింది. శక్తిపీఠమైన జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలకు ప్రతిరోజు వేలాది మంది భక్తులు అమ్మవారిని స్వామివారిని దర్శించుకోవడానికి వస్తుంటారని భక్తులు తుంగభద్ర నదిలోని స్నానమాచరించిన అనంతరం పుష్కర ఘాటులో దుస్తులను మార్చుకొనుటకు నూతన గదులను త్వరగా నిర్మించాలని ఆలయ ఈవో కు, తాసిల్దార్ తెలిపారు. పుష్కర ఘాటులో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా వెంటనే నూతన గదుల పనులను ప్రారంభించాలని తాసిల్దార్ అన్నారు. అలాగే పుష్కర ఘాటు నందు నూతన సౌచాలయములు నిర్మాణమును చేపట్టుటకు స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సరస్వతి, ఆలయ ఉప ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మ, టూరిజం శాఖ సిబ్బంది, కాంట్రాక్టర్ ఆలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## జిల్లాలో నీట మునిగిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి : భారతీయ కిసాన్ సంఘ్ డిమాండ్



**నారాయణపేట మేజర్ న్యూస్ :** జిల్లా నందు వారం రోజులు పాటు కురుస్తున్న వర్షానికి రైతులు పండించిన పంటలు అన్ని నీట మునిగి కుళ్ళిపోయే దశ ఏర్పడిన సందర్భంగా రైతుల ఎంతో శ్రమించి కష్టపడి తొలకరి జల్లు సమయంలోపల విత్తనాలు ఎదబెట్టి చేతికి అందే దశలో వారం రోజులు వర్షం కురవడం వల్ల మొక్కలన్ని ఎదుగుదలకు నిలిచిపోవడం జరిగింది. ప్రస్తుతం దశానందు పూత గాయపట్టే సమయంలో వర్షం బిబిసం వల్ల మొక్కలని నిద్ర వస్తువులకు చేరడం జరిగి వేరుదశ కృంగిపోవడం వల్ల రోగాలు వచ్చే ప్రమాదం ఉన్నది రైతులు ఎంత ఖర్చు పెట్టినా తిరిగి చేతికి రాదు కాబట్టి ప్రభుత్వము క్రాప్ డామేజ్ కింద అందరికీ నష్టపరిహారము ఎకరాకు 25 వేల చొప్పున ఇవ్వాలని భారతీయ కిసాన్ సాంగ్ డిమాండ్ చేస్తున్నది ఇప్పటికే అన్ని గ్రామాల చెరువులు నిండినవి కాబట్టి వేరే పంట వేసుకోవడానికి కూడా ఇప్పుడు సమయం కాదు మళ్లీ భూమి తయారుచేసుకొని పంట పండించుకోవాలంటే మళ్లి వర్షాలు వచ్చే అవకాశం ఉన్నది రైతులు ఇంతవరకే బ్యాంకులో రుణాలు పొంది ప్రైవేట్ గా గాని అప్పులు చేసుకొని పంటలు పండించుకోవడం జరిగినది ఇప్పుడు మళ్లీ పెట్టుబడికి ఇబ్బంది కలుగుతున్న సందర్భంగా ప్రభుత్వం కచ్చితంగా రైతుకు ఆదుకొని న్యాయం చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ డిమాండ్ చేశారు. ఇట్టి విషయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ఏవో కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి పట్టణ అధ్యక్షులు ఆకుల వెంకటప్ప అంజప్ప యాదవ్ ఉపాధ్యక్షులు తంగు విశ్వనాథ్ రెడ్డి రాము గౌడుగు లక్ష్మీనారాయణ మొగులప్ప బుగ్గప్ప బసప్ప పెద్ద జట్రం అంజప్ప తదితరులు పాల్గొనడం జరిగింది.

## వ్యక్తిగత మనోభావాలను గాయపరిచే విధంగా మాట్లాడితే మన్నించేది లేదు

### - వనపర్తి ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులు అంబటి స్వామి



**వనపర్తి రాజీవ్ చౌక్ , మేజర్ న్యూస్ :** తన ఉనికి కాపాడుకోవడానికి తప్పుడు మెసేజ్ లు పెడుతే ఎంతటి వారినైనా వదలి పెట్టమని వనపర్తి ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులు అంబటి స్వామి హెచ్చరించారు. గురువారం వనపర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యక్తిగతంగా మాకు ఎవరు వ్యతిరేకం కాదని ఆయన స్పష్టం చేశారు. ఎవరినైనా వ్యక్తిగత మనోభావాలను గాయపరిచే విధంగా మాట్లాడుతే మన్నించేది లేదన్నారు. జర్నలిస్టుల ప్లాట్ల విషయంలో అవకతవకలు జరిగిన విషయం అందరికి విదితమే అన్నారు. నోరును అదుపులో పెట్టకుని మాట్లాడుతే గౌరవం ఉంటందని ఆయన చెప్పారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తే తగిన ఫలితం తప్పదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు ద్యారపోగు రవి కుమార్, కాటేపాగ ఉస్సేన్, సీనియర్ జర్నలిస్టు దశరథం, ఉపాధ్యక్షులు అంజనేయులు, కార్యదర్శి కడమంచి శేఖర్, సిరిగిరి శివ ఉన్నారు.

## ఆలయాలను దర్శించుకున్న డిసిసిబి చైర్మన్



**అలంపూర్ మేజర్ న్యూస్:** అష్టదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాలబ్రమేశ్వర స్వామి ఆలయాలను గురువారం రోజు డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి పిఏసిఏస్ అధ్యక్షులు ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు వీరికి ఆలయ ఈవో సురేందర్ కుమార్ అర్చకులు వీరికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం జోగులాంబ దేవి అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు చేశారు. ఆలయాల విశిష్టతల గురించి ఆలయ అర్చకులు వారికి వివరించారు. ఆలయ ప్రాంతంలోని ఉన్న నవబ్రహ్మ ఆలయాలను చూసి డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ పుణ్యక్షేత్రంలో నవబ్రహ్మ ఆలయాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని అలాగే ప్రతిరోజు వివిధ దూర ప్రాంతాల నుంచి జోగులాంబ దేవి అమ్మవారు బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకోవడం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని మనం చేసుకున్న పుణ్యఫలం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ రంగారెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లా పిఏసిఏస్ చైర్మన్ల ఫోరం అధ్యక్షులు పోతుల మధుసూదన్ రెడ్డి, డిసిసిబి జనరల్ మేనేజర్ పురుషోత్తం రావు, డిజిఎం కృష్ణ ప్రసాద్, ఏజీఎంలు శ్రీనివాస్ ,రమేష్, అలంపూర్ పిఏసిఏస్ అధ్యక్షులు మోహన్ రెడ్డి ,జిల్లాలోని 10 సింగిల్ విండో చైర్మన్ లు బ్యాంక్ మేనేజర్లు సూపర్వైజర్లు, సహకార సంఘాల కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జిఎంఆర్ కు పితృవియోగం : ప్రముఖుల నివాళి



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్.** దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి తండ్రి జి.కృష్ణారెడ్డి(80) కొద్ది రోజులుగా అనారోగ్యలతో బాధపడుతూ గురువారం ఉదయం తుది శ్వాస విడిచారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి.మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ,జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా ఎస్పీ జానకి, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు మన్నే జీవన్ రెడ్డి, ఏపీ మిథున్ రెడ్డి లు పార్టీవ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు సాయంత్రం కృష్ణారెడ్డి అంత్యక్రియలు జరిగాయి.

## వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి .వెంకటేష్.



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలం పరిధిలోని గురువారం నాడు జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్. అగ్రికల్చర్ ఏవో రాజేంద్ర అగర్వాల్ అగ్రికల్చర్ బృందంతో కలిసి గురకొండ మరియు బస్వాపూర్ గ్రామాలలోని వర్షంకు దెబ్బతిన్న పంటలను పరిశీలించి ఈ మధ్య పడ్డ వర్షాలకు పంట నష్టం ఏమైనా జరిగితే అట్టి విషయాన్నీ జిల్లా కార్యాలయకనికి పంపమని ఆదేశాలు జారీ చేస్తూ అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారుల బృందం రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత కోసమే షీ టీమ్స్ , వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

### - జిల్లా ఎస్.పి. రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** మహిళల భద్రత కోసమే షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, మహిళలపై వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవనిజిల్లా ఎస్.పి. రావుల గిరిధర్ పేర్కొన్నారు. గురువారం జిల్లా షీ టీమ్స్ , సైబర్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో జిల్లా మెడికల్ కాలేజ్ విద్యార్థులకు వనపర్తి షీ టీమ్, సైబర్ సెక్యూరిటీ డి.ఎస్.పిరత్నం, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ బాలికలపై , మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, లైంగిక దాడులు , యాంటీ ర్యాగింగ్ , ఆత్మహత్యలు, సైబర్ క్రైమ్స్ , టీ సేఫ్ అప్లికేషన్ , బాలికల అక్రమ రవాణాపై అవగాహనా కల్పిస్తున్నామని అన్నారు . మహిళలకు కొత్తగా పొందుపర్చిన చట్టాల పై అవగాహన కల్పించారు. ఆపద సమయం లో డయల్ 100 , షీ టీమ్ వనపర్తి జిల్లా వారి నెంబరుకు 6303923211 సంప్రదించాలని లేదా వాట్సాప్ మెసేజ్ చేయాలని అన్నారు. మహిళలు ఒంటరిగా ఆటోలలో , బస్సు లలో ప్రయాణిస్తున్నపుడు ఏదైనా అనుమానంగా అనిపిస్తే షీ టీమ్ వారికి లేదా డైయల్ 100 ను సంప్రదించాలని తెలిపారు. మహిళలు పలు జాగ్రతలు పాటించి ధ్యైర్యంగా ముందుకు సాగి ఎట్టి పరిస్థితిలోను ఎవరికీ కూడా భయపడకుండా, ఎవరికి లొంగకూడదని తెలిపారు. ఒకవేళ సైబర్ హరాస్మెంట్ కు గురైన సమయంలో సైబర్ క్రైమ్ కు లేదా తక్షణమే డయల్ 1930 లేదా డయల్ 100 కి లేదా సంబంధిత పోలీసు స్టేషన్ సంప్రదించాలని తెలిపారు. షీ టీమ్స్ ను సంప్రదించడానికి వాట్సప్, ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్ , క్యూఆర్ కోడ్ లను ఉపయోగించుకుని సేవలను పొందాలని తెలిపారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీత మహిళల చట్టాలను విద్యార్థులకు వివరించారు. ఈ అవగాహన సదస్సులలో వనపర్తి జిల్లా సైబర్ సెక్యూరిటీ ఇన్చార్జ్ డిఎస్పి రత్నం, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ సునందని, సెకండ్ క్లాస్ మేస్టేట్ కోర్టు ఏపీపీ సునీత , డాక్టర్ రవికుమార్ ఫాకాలిటి , వనపర్తి సీఐ నాగభూషణం , రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి,వనపర్తి టౌన్ 2 ఎస్సై రామరాజు , షీ టీం సభ్యులు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు , కానిస్టేబుళ్లు రమేష్ , కృష్ణ ,సైబర్ సెక్యూరిటీ కానిస్టేబుల్ విజయ్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రెండో విడత ఎరువులకైనా డబ్బులు అందేనా..



**కోస్గి మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయం ఎప్పుడు అందిస్తుందోనని రైతులు ఎదురు చూస్తున్నరని మండల బిఆర్ఎస్ నాయకులు వెంకట్ నర్సింలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వానకాలం సాగు మొదలై రెండు నెలలు కావస్తున్నా రైతు భరోసా పథకం అమలు ఊసే లేదని,రైతులు పెట్టుబడుల కోసం బ్యాంకుల్లో రుణాలు తీసుకుంటుండగా అందుకు వీలు లేని వారు ప్రైవేటు అప్పులపై ఆదారపడతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2018 నుండి వానాకాలం సీజన్ నుంచి రైతు బంధు పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. ఎకరాకు ఐదు వేల రూపాయల చొప్పున రెండు సీజన్లలో 10వేల రూపాయలు పెట్టుబడి సాయంగా అందిస్తూ వచ్చిందన్నారు. గడిచిన ఆరు సంవత్సరాలలో వానాకాలం, యాసంగి సీజన్లలో 12 సార్లు రైతులకు క్రమం తప్పకుండా పెట్టుబడి సాయాన్ని అందించారని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం రైతు భరోసాపై దృష్టి సారిస్తుందని రైతులు ఆశిస్తున్న నేటి వరకు రైతుబంధు పంపిణీ జరగలేదని అన్నారు. సెప్టెంబర్ రెండవ వారం లోగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే రెండో విడత ఎరువులు, క్రిమిసంహారక మందులు కొనుక్కోవడానికి అయినా రైతులకు ప్రభుత్వ సాయం ఉపయోగపడుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే రైతులకు భరోసా అందించాలని డిమాండు చేశారు.

## వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎస్సై నవీద్



**కృష్ణ మేజర్ న్యూస్ :** వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై నవీద్ అన్నారు. గురువారం మండలంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో గణేష్ ఉత్సవాలపై సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వినాయక మండపాల ఏర్పాటుకు ప్రదేశం, నిమజ్జనం వివరాలు పోలీస్ శాఖ ఆన్లైన్లో తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలన్ని సూచించారు. సంబంధించిన ఆన్లైన్ దరఖాస్తును జిరాక్స్ కాపీని పోలీస్ స్టేషన్లో ఇవ్వాలన్నారు. ఈ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్ని గణేష్ నిర్వాహకులకు సూచించారు. మండపాల చుట్టూ పరిసర ప్రాంతాల్లో ఎవరికీ ఇబ్బందులు కలిగించకుండా, జాగ్రత్తలు పాటిస్తూ పండగను ప్రశాంతంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మెలగాలని కోరారు. ఏకడైనా సమస్య తలెత్తినా వెంటనే పోలీస్ సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు. శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే సహించమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ దయాకర్ రెడ్డి, విద్యుత్ ఏఈ ధర్మతేజ్, ఏఎస్ఐ సురేందర్, పోలీస్ సిబ్బంది, గణేష్ మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## రిలే నిరాహార దీక్షలు ప్రారంభం



కృష్ణ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ముడుమల్ లో గత ఆగస్టు నెల 18 తేదీ దళిత వధూవరులను ఆలయ పూజారి పెళ్లికి అడ్డుపడి అవమానపరిచిన చక్రపాణి ని వెంటనే అరెస్టు చేసి ప్రభుత్వ ఉద్యోగం నుండి తొలగించాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం ఎదుట ముడుమాల్ దళిత న్యాయ పోరాట కమిటీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రీలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు, ముడుమల్ దళిత న్యాయ పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ దళితులను అవమానపరిచిన చక్రపాణి పై ఎఫ్ఐఆర్ నమోదయిన ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం ఉద్యోగం నుంచి తొలగించకపోవడంపై తాహసిల్దార్ కి ఎంపీడీవోకి వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. తక్షణమే అధికారులు స్పందించి చక్రపాణిని అరెస్టు చేయాలని లేని యెడల రీలే నిరాహార దీక్షలతో పాటు నిరసనలు, ర్యాలీలు పెద్ద ఎత్తున చేపడుతామని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముడుమల్ దళిత న్యాయ పోరాట కమిటీ నాయకులు,-అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ నియోజకవర్గ అధ్యక్షులు పృథ్వీరాజ్, కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు జీర్గల్ నగేష్ మాదిగ,మాల మహానాడు జిల్లా అధ్యక్షులు, టిఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులు బొప్పల్లి వెంకటేష్, నారాయణ, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఉప్పరపల్లి బాలకృష్ణ, ముడుమల్ గ్రామస్తులు నాగప్ప, మారెప్ప కే ఎన్ పి ఎస్ కార్యకర్త, దాసరి వెంకటప్ప, లక్ష్మణ్,తిరుమలేష్, తిమ్మప్ప,కృష్ణ,ఓబ్లేష్,అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ క్రియాశీలక సభ్యులు నరేష్,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టు చీర కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు

**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో ఆంజనేయులు కూతురు ఆశాశ్రీ చిరంజీవి మీనాక్షి పుట్టు చీర కార్యక్రమంలో పాల్గొన్న శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి మరియు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని మీనాక్షిని అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈ కురుమన్న, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ బుక్క శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి ఎస్ దామోదర్ గౌడు, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎన్ విజయకుమార్ , రామన్ గౌడు, నాగసానిపల్లి కాంగ్రెస్ నాయకులు మండగిరి చిన్న గోవిందు, గొల్లవాలా పరుశరాముడు, జి శేఖర్, జానంపేట గౌని నరేష్ రెడ్డి, తిరుపతయ్య, మరియు బోయ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## దివంగత ఉపాధ్యాయుని కుటుంబానికి అండగా ఉంటాం



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండాల్ తపోవన్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కౌకుంట్ల గ్రామానికి చెందిన ఇంగ్లీష్ టీచర్ నాగరాజు గత మూడు నెలల క్రితం గుండె పోటుతో అకాల మరణం చెందటం జరిగింది. నిరుపేద కుటుంబానికి చెందిన తనకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు కలరు కావున తపోవన్ పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులందరి తరపున నుండి 85000 రూపాయల నగదు, 50 కిలోల బియ్యం వారి కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగింది. అదే విధంగా వారి కుటుంబ ఫ్యామిలీలో.ఒకరికి పాఠశాల విద్య పూర్తి అయ్యే వరకు ఉచిత విద్య, ఇంకొకరికి ఉచిత విద్యతో పాటు యూనిఫాం, పుస్తకాలు, హాస్టల్ విద్యకు అయ్యే ఖర్చు కూడా పాఠశాల తరపున తామే ఆ ఇద్దరు పిల్లలు చదువు పదవ తరగతి పూర్తి అయ్యే వరకు భరిస్తామని పాఠశాల ప్రిన్సిపాల్ వర్కుటి నిరంజన్ రెడ్డి కుటుంబ సభ్యులకు హామి ఇచ్చారు. వారి కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటామని పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వర్కుటి నిరంజన్ రెడ్డి, ఉపాధ్యాయులు చంద్రయ్య నర్సింహులు, అమీర్, అనురాధ, ఉమ, అపర్ణ, సబీహా, పావని, కల్యాణి, స్వాతి, స్వప్న, శిరీష, భార్గవి, గౌతమి, కరిష్మా, రీతు,కనీస్, మౌనిక పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు డి కొని వ్యక్తి కి తీవ్ర గాయాలు

**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రం రేవల్లి గ్రామ శివారులో రెండు ద్విచక్ర వాహనాలు డి కొని వ్యక్తి కి తీవ్ర గాయాల పాలు కావడం జరిగింది. స్థానిక ఎస్ ఐ రాము తెలిపిన వివరాల ప్రకారం ఎదుల మండల కేంద్రానికి చెందిన తెలుగు కేశవులు (55) సం,తన కుమారుడు మల్లేష్ తో ఉదయం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి స్వంత పనుల నిమిత్తం వెళ్లారు,అనంతరం మధ్యాహ్నం తిరుగు ప్రయాణం లో రేవల్లి గ్రామ సమీపంలో ఉన్న పెట్రోల్ బంకు ముందు వీరి ద్విచక్ర వాహనానికి ప్రమాదవశతు ఎదురుగా అతి వేగంతో వచ్చిన తల్పునూర్ గ్రామానికి చెందిన వ్యక్తుల ద్విచక్ర వాహనం డికొనడం జరిగింది. ప్రమాదం సమయంలో మల్లేష్ కు స్వల్ప గాయాలు కాగా,వాహనం నడుపుతున్న కేశవులు కు తలకు తీవ్ర గాయాలు కావడం తో అతనిని నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆస్పిటల్ కు తరలించినట్టు తెలిపారు. ప్రమాదం పై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తూన్నట్టు ఎస్ ఐ చెప్పారు.

## గుర్తుతెలియని వాహనం డి మహిళా మృతి



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలో గుర్తు తెలియని ఆడ మనిషి బుధవారం నాడు రాత్రి పది గంటల సమయం లో ఇటిక్యాల మండలం లోని బీచుపల్లి గ్రామ సమీపంలో దేవాలయం కమాన్ ఎదురుగా ఎన్ హెచ్ 44రోడ్డు మీద కర్నూల్ నుంచి హైదరాబాద్ వెళ్లే దారిలో రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం టక్కరివ్వగా ఆమె అక్కడక్కడే మృతి చెందింది అట్టి ఆడ మనిషి వయస్సు అందాజ 35-40 సం:ల మధ్య ఉండవచ్చు,వంకాయ రంగు కలిగిన జాకెట్ మరియు గోధుమ మరియు నారింజ రంగు కలిగిన పూల డిజైన్ చీర ధరించి ఉన్నది ఎవరైనా ఆమెను గుర్తు పట్టినచో ఇటిక్యాల ఎస్సై కి 8712670282 సమాచారం అందించగలరాణి తెలిపారు.

## గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి



**లింగాల, మేజర్ న్యూస్:** గణేష్ ఉత్సవాలలో ఎలాంటి ఆవంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని లింగాల ఎస్సై జగన్మోహన్ సూచించారు. గురువారం ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల మండపాల ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలన్నారు. మండలపాల దగ్గర తప్పనిసరి కమిటీ సభ్యులు నిత్యం ఉండేలా చూసుకోవాలన్నారు. డీజే లకు అనుమతి లేదని రాత్రి 10 దాటితే సౌండ్ సిస్టము బందు చేయాలన్నారు. ప్రజలకు అసౌకర్యం కలుగకుండా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్ట ప్రకారంగా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## చేప పిల్లల టెండర్ల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** డైరెక్టర్ అఫ్ ఫిషరీస్ హైదరాబాద్ మరియు తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ వినతి సమర్పించిన నారాయణపేట జిల్లా మాత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఎ కాంత్ కుమార్ గురువారం హైదరాబాద్ మాత్స్య భవన్ లొ డైరెక్టర్ అఫ్ ఫిషరీస్ ప్రియాంక ఆలా తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ కలిసిన నారాయణపేట జిల్లా మాత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఎ కాంత్ కుమార్ కలిసి ఈ సంవత్సరం జిల్లా లొ గల రిజర్వాయర్ లు మరియు చెరువులు, కుంటలు భారీ వర్షాల కారణంగా నిండుకున్నాయని ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ఉచిత చేప పిల్లల కార్యక్రమం చేప పిల్లల టెండర్ల ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలనీ వినతి పత్రం సమర్పించారు.

## ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సి ఏం ఆర్ ఎఫ్ చెక్ పంపిణి చేసిన కాంగ్రెస్ నాయకులు



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలో గురువారం ఎమ్మెల్యే తుడి మేఘ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం నుండి మంజూరు అయినా సిఏంఆర్ఎఫ్ చెక్ లను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పర్వతాలు ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు తో కలిసి లబ్దిదారులకు వారి వారి ఇంటి కి వేళ్లి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ గత ప్రభుత్వ అయం లో మంజూరు అయినా సిఏంఆర్ఎఫ్ చెక్ లను లబ్దిదారులు ఎమ్మెల్యే కార్యాలయం కు వెళ్లి తీసుకోవలిసి వచ్చేదాని,అందుకోసం వారు ఎన్నో కష్టాలు పడవలిసి వచ్చేది, అది చుసిన మన ఎమ్మెల్యే మంచి మనసు తో అలోచించి లబ్దిదారులను ఎమ్మెల్యే కార్యాలయం వచ్చే అవసరం లేకుండా వారికి ఇబ్బంది కలగకుండా ఆయా గ్రామాలలో వారి ఇంటికే వెళ్లి మంజూరు చేసిన చెక్ లను లబ్దిదారులకు పంపిణి చేయడం జరిగింది అని తెలిపారు.మండలనికి మొత్తం అయిదు లక్షల తొంబై ఎనమిది వేలా రుపాయల విలువ గల 17 సీఎంఆర్ఎఫ్ చెక్ లు మంజూరు కాగా వాటిని స్థానిక కాంగ్రెస్ నాయకుల సమక్షంలో లబ్దిదారులకు అందజేయడం జరిగింది.చెక్ లు పొందిన లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే మేఘ రెడ్డి, కాంగ్రెస్ నాయకుల కు ధన్యవాదములు తెలిపారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

### - జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. గురువారం ఉదయం పెబ్బేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు విద్యార్థుల చేత ప్రార్థన చేయించి వ్యక్తిగత పరిశుభ్రత పై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన వేడి భోజనం అందించాలని అన్నారు. వసతి గృహ ఆవరణ పరిసర ప్రాంతాలు వంటగది పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్న విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, భోజనానికి ముందు భోజనం తర్వాత సబ్బుతో చేతులు కడుకోవాలని అన్నారు. విద్యార్థులకు జ్వరం లక్షణాలు ఉన్నట్టయితే వెంటనే తగు చర్యలు తీసుకొని దగ్గరలో ఉన్న ప్రాథమిక కేంద్రానికి తరలించి చికిత్స అందించాలని , వసతి గృహ సంక్షేమ అధికారి సిబ్బందికి ఆదేశించారు. ప్రతి ఆదివారం వసతి గృహంలో స్వచ్ఛభారత్ నిర్వహించి పరిసరాల పరిశుభ్రత పాటించాలని సిబ్బంది విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి బి.జి అమృత సాగర్, వసతి గృహ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి బూతు నుండి సభ్యత్వాలు నమోదు చేసే విధంగా ప్రణాళికలు రూపొందించాలి

### - జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రతి బూతు నుండి 200 కు మించి సభ్యత్వాలను నమోదు చేసే విధంగా ప్రణాళికలు రూపొందించి అందరినీ భాగస్వామ్యం చేయాలని జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ పేర్కొన్నారు. వనపర్తి పట్టణ శాఖ సభ్యత్వ కార్యశాల పట్టణ అధ్యక్షులు బచ్చు రాము జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ మాట్లాడుతూ... రాబోయే మున్సిపల్ ఎలక్షన్లకు ఇదొక మంచి అవకాశం గా భావించి ప్రతి ఒక్క ఓటరును కలిసి సభ్యత్వాలను చేస్తే వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి అత్యధిక సీట్లు వస్తాయని దీనికి తగ్గట్టుగా ప్రణాళికలు రూపొందించుకొని పట్టణ శాఖ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ కన్వీనర్ మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటరెడ్డి, ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి శ్రీశైలం, చిత్తారి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, ఉపాధ్యక్షులు సీతారాములు, సుమిత్రమ్మ, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రాధమ్మ, మాజీ అధ్యక్షురాలు కల్పన, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఉప్పరి దొడ్డప్ప

- మార్కెట్ వైస్ చైర్మన్‌గా పచ్చర్ల కుమార్
- జీవో జారీ చేసిన ప్రభుత్వం



**ఐజ మేజర్ న్యూస్:** అలంపూర్ మార్కెట్ కమిటీ జీవోను గురువారం రోజు ఏ ఐసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే డా. ఎస్ఏ సంపత్ కుమార్ చేతుల మీదుగా ఐజ మండలం బింగు దొడ్డి మాజీ సర్పంచ్ దొడ్డప్ప మార్కెటింగ్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ అందుకోవడం జరిగింది. హైదరాబాదులోని సంపత్ కుమార్ నివాసంలో జీవో ను అందుకున్న అనంతరం సంపత్ కుమార్ కి శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించి కృతజ్ఞతలు తెలియజేసిన చైర్మన్ వైస్ చైర్మన్ ఈ సందర్భంగా వారికి ఈ అవకాశాన్ని కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డ్రై డే స్పెషల్ డ్రైవ్



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండలం లోని అన్ని గ్రామాల లో గురువారం డ్రైడే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఐశ్వర్య తెలిపారు.భారీ వర్షాల వలన అన్ని గ్రామాలలో పరిసరలు అనారోగ్య పరిస్థితులు ఏర్పడటం వల్ల దోమలు ‘ ఈ గలు వృద్ధి చెంది డెంగి మలేరియా ‘ మరియు నీరు కలుషితం కావడం వలన టైఫాయిడ్ కామెర్లు మొదలగు వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా ఈ రెండు రోజులు ఆశా కార్యకర్తలు. ఎన్ ఎన్ ఎం లు ప్రతిగ్రామంలో నీరు నిల్వ వున్న ప్రతి వస్తువు ను ఖాళీ చేయించి ప్రజలకు దోమ లార్వా నిర్మూలన ‘ ఆ వ్యాధులను అరికట్టు టపై అవగాహన కల్పించాలన్నారు.

## గొర్రెల చోరిలో ముగ్గురు అరెస్టు



**కృష్ణ మేజర్ న్యూస్ :** గొర్రెల చోరి కేసులో ముగ్గురుని అరెస్టు చేసి రిమాండ్ కి పంపించినట్లు సిఐ చంద్రశేఖర్, ఎస్సై నవీద్ తెలిపారు. గురువారం మండలంలోని పోలీస్ స్టేషన్ లో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ముఖ్యంగా కున్సి , హిందూపుర్ 150 జాతీయ రహదారి (యాదగిరి) పక్కన ఉన్న గ్రామాల్లో గొర్రెల దొంగతనాని పాల్పడినట్లు తెలిపారు. గురువారం ఉదయం 8 గంటల సమయంలో తుకారం రాథోడ్ తండ్రి గోబ్రా నాయక్ బాదేపల్లి తాండాకు చెందిన వ్యక్తి ని గొర్రెల చోరీలో అరెస్టు చేసి టవేరా వాహనం, ఒక స్కూటీ, 1లక్ష 65 వేల రూపాయల స్వాధీనం చేసుకొని ఆ నగదును సీజ్ చేసి ఆ వ్యక్తిని రిమాండ్ కు పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నవీద్, ఏఎస్ఐ సురేందర్, పోలీస్ కానిస్టేబుల్ సిబ్బంది, ఉన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
6 సెప్టెంబరు 2024

## సమాజానికి మార్గదర్శకులు గురువులు
## హై స్కూల్ జిహెచ్ఎం బషీర్ అహ్మద్



**లింగాల, మేజర్ న్యూస్:** సమాజానికి మార్గ దర్శకులు గురువులని లింగాల హైస్కూలు జిహెచ్ఎం బషీర్ అహ్మద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. గురుపూజోత్సవంలో భాగంగా లింగాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సర్వ పల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం బషిర్ అహ్మద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిది



**వెల్దండ మేజర్ న్యూస్ :** సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్ట లేనిదని పలువురు వక్తలు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం వెల్దండ మండల కేంద్రంలో మండల పరిధిలోనికొట్ర .రాచూర్ జడ్.పి.హెచ్.ఎస్ తదితర పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ .ఎం. టి వెంకటరెడ్డి. వెంకట్ రెడ్డి ఉపాధ్యాయులు కిష్టా రెడ్డి. జంగయ్య . రాం కిషన్ . మురళీ. జైపాల్ . సురేష్ . సుదర్శన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు:



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని విశ్రాంత ఉద్యోగుల కార్యాలయం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ సేవాసదనలో మహోపద్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణ గారి జయంతి పురస్కరించుకొని వారి విగ్రహానికి పూలమాల వేసి ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించడం జరిగినది, కార్యక్రమంలో , మండల అధ్యక్షులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, కార్యదర్శి యుగంధర్ రెడ్డి, వెంకట శెట్టి, నర్సయ్య, వార్డెన్ చెన్నయ్య, కృష్ణయ్య,పాండు, పాండురంగయ్య, వేణుగోపాల్, వెంకట్ రెడ్డి జగన్మోహన్ రావు తదితర విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉప్పలపహాడ్ గ్రామంలో గురువారం సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా యువ నాయకులు నర్సిరెడ్డి పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ ను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక సిద్ధార్థ మోడల్ స్కూల్ లో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు, స్థానిక ఎమ్మార్సీ భవనంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక సిద్ధార్థ మోడల్ స్కూల్లో విద్యార్థులు ఉపన్యాసాల పోటీ నిర్వహించారు.విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకున్నారు బహుమతులు అందజేశారు పాఠశాల ప్రిన్సిపల్ శివప్రసాద్, అనూష, దివ్యలను విద్యార్థుల సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల అధ్యక్షులు చంద్రశేఖర్, సింగిల్ విండో డైరెక్టర్ రాజ మహేందర్ రెడ్డి, ఎమ్మార్సీ సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపూజోత్సవ దినోత్సవం



**కోయిల్ కొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న పారుపల్లి గ్రామపంచాయతీలోని శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ లో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ నరేందర్ జి మాట్లాడుతూ, సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా విలువైనదని ఆయన తెలియజేశారు. అదేవిధంగా భావితరాలకు ఉపయోగపడే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దే విధంగా కృషి చేస్తారని ఆయన సూచించారు. అనంతరం శ్వేతా మద్యం మందిర్ హై స్కూల్ ఉపాధ్యాయ బృందానికి శాలువులతో ఘనంగా సన్మానించారు.

## ఎన్టీఆర్ కళాశాలలో ఘనంగా గురుపూజోత్సవం.



**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళ డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాలలో ప్రిన్సిపాల్ ,అధ్యాపకులంతా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించినారు. అదేవిధంగా న్యూ టౌన్ లోని రాజేంద్రనగర్ బ్రాంచ్ కి చెందిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ వీరా లక్ష్మి, డిప్యూటీ మేనేజర్ వెంకటేష్, బ్యాంకు సిబ్బంది కూడా కళాశాలలోని అధ్యాపకులందరినీ పెన్ను, పుష్పగుచ్చంతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రతి గురువు, శిష్యులు తనకన్నా ఉన్నతమైన స్థానంలో ఉండాలని సమాజంలో గౌరవాన్ని దక్కించుకుంటే అదే తమకు గర్వకారణమని భావిస్తారని అంటూ అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని అందించే అవకాశం ప్రపంచంలో ఒక్క ఉపాధ్యాయులకే దక్కుతుందని అన్నారు. విద్యార్థులతో ఉపాధ్యాయులు మమతాను బంధం ఉండాలని సూచించారు భావి పౌరులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అని అన్నారు. అలాగే వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ అనురాధ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన ఉన్నతికి కారకులు అయినా గురువులను సత్కరించడం మంచిదని గురు శిష్యుల బంధం పవిత్రమైనదని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ , సైన్సెస్ విద్యార్థినిలు అధిక సంఖ్యలో పాల్గొని అధ్యాపకులను ఘనంగా సన్మానించడం జరిగింది.

## ఘనంగా ఉపాధ్యాయులకుసన్మానం



**కోయిల్ కొండా మేజర్ న్యూస్:** గార్లపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవం సందర్భంగా గార్లపాడు లోని వెంకట రామారెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు విద్యార్థుల చేత ఉపాధ్యాయులకు ఆటల పోటీ లునిర్వహించారు .ఈ ఆటల పోటీల్లో గురువుగారు – గురు చూసి కొట్టండి, పాట ఆగిందా– సీటు గోవిందా పంతులుగారు – పట్టుకొండి లాంటి వినూతనమైన ఆటలను ఉదయం పూట ఉపాధ్యాయులను గ్రామస్తులు,విద్యార్థులు ఆడించారు, మధ్యాహ్న సమయంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు గార్లపాడు గ్రామ యువకుల చేత ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పవన్ కుమార్, ఉపాధ్యాయులు కార్యక్రమాన్ని నిర్వహించినటువంటి వెంకట రామారెడ్డి, వెంకట రాములు, రమేష్ పతంగి, మరియు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు



**మదనాపురం (కొత్తకోట), మేజర్ న్యూస్ :** కొత్తకోట మండల కేంద్రంలోని కనిమెట్ట గ్రామంలో ఉన్నత పాఠశాలలో గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తాజా మాజీ సర్పంచ్ పరమేష్ మాట్లాడుతూ... విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పి వాళ్లను క్రమశిక్షణగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులది ప్రధానమైన పాత్ర అని, తల్లి తండ్రి తర్వాత స్థానం గురువులది కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థి గురువులకు తల్లిదండ్రులకు గౌరవించి క్రమశిక్షణతో మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు , వార్డ్ మెంబర్లు , యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**మదనాపురం, మేజర్ న్యూస్ :** మదనాపురం పట్టణ కేంద్రంతో పాటు దుప్పల్లి, కొత్తపల్లి, అజ్జకోలు తదితర గ్రామాలలో ఉన్న పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి వేడుకలను జరిపించారు. ఉపాధ్యాయ సిబ్బంది బాల, బాలికలకు అవగాహన కల్పించారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదిగితే ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు వస్తాయని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో అందరూ శ్రద్ధగా చదువుకొని లక్ష్యాలను చేరుకోవాలన్నారు. అనంతరం ఉపాధ్యాయ సిబ్బందిని పాఠశాల విద్యార్థి, విద్యార్థినిలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థి, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**అమరచింత, మేజర్ న్యూస్:** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని అమరచింత మండలంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను గురువారం జరుపుకున్నారు. అమరచింత మండల పరిధిలోని మస్తీపూర్, నందిమల్ల, నాగల్ కడుమూరు, పామిరెడ్డి పల్లె, పలు గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. అలాగే అమరచింత మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల పాఠశాల,ప్రయివేట్ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. అమరచింత పట్టణంలోని విజేత హై స్కూలులో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఉపాధ్యాయులకు విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, అగ్రిప్ప, వైదూర్యమ్మ, విజేత హై స్కూల్ కరస్పాండెంట్ జాలిగి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు మోహన్, ఆర్. పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉప్పేరు గ్రామంలో స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పేరులో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరిగాయి. పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు డి గౌరీశంకర్ అధ్యక్షతన ఉపాధ్యాయ బృందం అంతా ఈ వేడుకలో పాలుపంచుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయుడు పి.నారాయణరావు, రాజ్యలక్ష్మిలను ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా సత్కరించడం జరిగింది. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకునే విధంగా వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతూ, గొప్పవారు గా ఎదగాలని ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థాయి లో ఉండడానికి క్రమశిక్షణ, నిర్దిష్టమైన ప్రణాళిక అంకితభావంతో స్వతహాగా చదివేలా ఉండాలని హితబోధ పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీకాంత్ రెడ్డి,ఉమాదేవి,రాజేందర్,జగదీశ్వరచారి, రంజిత్కుమార్, నారాయణరావు ,రామకృష్ణ, సాయి, సుధాకర్, జయరాజ్, సంపత్ కుమార్, యువరాజ్, ప్రతాప్, రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు,మరియు పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్ దివ్యభారతి, కవిత ,మల్లేశ్వరి, గణేష్, పాల్గొన్నారు.

## టీచర్స్ డే సందర్భంగా ఉపాధ్యాయులకు సన్మానం



**ఐజ మేజర్ న్యూస్:** ఐజ మండల కేంద్రంలోని లయోలా పాఠశాలలో ఉపాధ్యాయులకు ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు పాఠశాల యజమాన్యం శాలువతో సన్మానించి ఉపాధ్యాయులను అభినందించారు. దేశానికి వెన్నెముక్కలాంటి చదువు నేర్పే గురువులు ఉపాధ్యాయులేనని పాఠశాల ప్రిన్సిపాల్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,ఉపాధ్యాయులు లేనిదే నేటి వరకు రాష్ట్రపతి గవర్నర్ ప్రధానమంత్రి ముఖ్యమంత్రి ఐఏఎస్ ఐపీఎస్ లాంటి అధికారులు లేరన్నారు. మీరు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రపతి గవర్నర్లు ఐఏఎస్ లు , ఐపీఎస్ లు ఉన్నారంటే ఉపాధ్యాయులు చెప్పిన విద్యతోనే నేడు ఈ స్థాయిలో వారు ఉన్నారని అన్నారు. ప్రతి వ్యక్తి గురువును గౌరవించినప్పుడే ఆ స్కూలు, ఆ ఊరు, రాష్ట్రం, దేశం ,బాగుపడుతుందని తెలిపారు. చిన్నప్పటినుండి విద్యార్థులకు చదువు నేర్పించిన ఉపాధ్యాయుడిని ఎప్పటికీ మర్చిపోకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## స్వామి వారి లడ్డు ప్రసాదం, పులిహోర ధరను పెంచవద్దు. - దేవస్థాన ఈవోకు బిజెపి వినతి



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** మండలంలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో వెలిసిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం జాతర ప్రాంగణంలోని అన్నదాన సత్రంలో టెండర్ల ప్రక్రియను ప్రారంభించారు.ఈ టెండర్లలో స్వామివారి లడ్డు ప్రసాదము రూ .20, పులిహోర రూ.15 ధర పెంచాలని టెండర్ దారులు కోరడంతో దేవస్థానం వారు ధరలు పెంచుతూ టెండర్ ప్రక్రియను ప్రారంభిస్తుండగా బిజెపి నేతలు అడ్డు తగిలారు.పెంచిన ధరలకు అనుగుణంగా టెండర్ నిర్వహించరాదని గత సంవత్సరం లడ్డు ప్రసాదం రూ.15 పులిహోర రూ.10 లకు పెంచుతూ టెండర్ వేశారు.దీని ద్వారా భక్తులు చాలా ఇబ్బందులు పడ్డారని మరల ధర పెంచడం ఏమిటని దేవస్థాన ఈవో మదనేశ్వర్ రెడ్డిని ప్రశ్నించారు.గత సంవత్సరం ధరలకు అనుగుణంగా లడ్డు ప్రసాదం, పులిహోర టెండర్ ను నిర్వహించాలని ఆలయ ఈవోకు వినతి పత్రం అందజేశారు.దీంతో లడ్డు ప్రసాదం, పులిహోర టెండర్ వాయిదా పడింది.ఈ వినతి పత్రం అందజేసిన వారిలో బిజెపి నేతలు నంబిరాజు, కురువ రమేష్, దశరథ్, శ్రీకృష్ణ ఉన్నారు.

### పండగలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి : సిఐ శివ శంకర్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబి పండగల సందర్భంగా సిఐ. శివ శంకర్ ఆధ్వర్యంలో మెట్రో గార్డెన్ ఫంక్షన్ హాల్ లో హిందూ, ముస్లిం మత పెద్దలు, మంటపలా నిర్వాహకులతో శాంతి సమావేశం నిర్వహించడం జరిగింది. గణేష్ నవరాత్రి ఉత్సవాలులో భాగంగా గణేష్ శోభాయాత్ర సమయంలో విగ్రహాల ఏర్పాటు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మత పెద్దలు ఉత్సవ కమిటీ సభ్యులు పలు సూచనలను చేశారు. ఈ సందర్భంగా పేట సిఐ శివశంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... నారాయణపేట మండలంలో ఇప్పటివరకు గణేష్ ఉత్సవాల సమయంలో ఎలాంటి ఘర్షణలు చోటు చేసుకోకపోవడం చాలా సంతోషకరమైన విషయమని ఈ సంప్రదాయాన్ని కొనసాగించాలని భవిష్యత్తులో కూడా ఎలాంటి సంఘటనలు జరగకుండా తమ వంతుగా ఉత్సవ కమిటీలు పాత్ర పోషించాలని కోరారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దు, తప్పుడు సమాచారంతో ఎవ్వరూ ఉద్రేకానికి లోనై చట్ట ఉల్లంఘనకు పాల్పడవద్దు, ఏదైనా ఉంటే అధికారుల దృష్టికి తెచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండపాలు నిర్వాహకులు హిందూ ముస్లిం మత పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

### శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి : ఎస్సై కురుమయ్య



**నర్వ మేజర్ న్యూస్:** మత సామరస్యం, సహోదర భావంతో పండుగలు జరుపుకోవాలని ఎస్సై కురుమయ్య అన్నారు.గురువారం రోజు నర్వ మండల కేంద్రంలో తన పోలీస్ కార్యాలయంలో గణేష్ మండపాల నిర్వహకులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై కురుమయ్య మాట్లాడుతూ రానున్న గణేష్ చతుర్థి, మిలాద్ ఉల్ నబి పండుగలు మత సామరస్యం, సహోదర భావంతో పండుగలు జరుపుకోవాలని,గణేష్ నిమజ్జనం, మిలాద్-ఉన్-నబి వేడుకలు ఒకే రోజు వచ్చాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉత్సవాలను సంతోషంగా జరుపుకునేలాఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం ఆదేశాల మేరకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ తరపున ముందస్తు చర్యలు తీసుకుంటామన్నారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని వర్గాల ప్రజలు సహకరించాలన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు విగ్రహాల ఏర్పాటుకు అవసరమైన అనుమతులు తీసుకోవాలన్నారు. వినాయక విగ్రహాల ఏర్పాటు కోసం నిర్వాహకులు సంబంధిత పోర్టల్‌లో అన్ని వివరాలు పొందుపరిచి అప్లికేషన్ సంబంధిత పోలీస్‌స్టేషనలో అందజేయాలని సూచించారు. మండపాల ప్రాంగణల వద్ద విద్యుత్ ప్రమాదాలు ఎలాంటి సంభవించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. ముఖ్యంగా యువత శాంతిభద్రతలకు భంగం కలిగే విధంగా ఎవరు పూనుకున్న చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని సూచించారు. డీజే లకు ఎట్టి పరిస్థితిలో అనుమతి లభించదని అయన తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబంది ఆంజనేయులు,శంకర్, రాజు రెడ్డి, మత పెద్దలు, గణేష్ యూత్ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల చేతుల్లో విద్యార్థుల భవిష్యత్తు

### కోస్గి లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ పూర్ణ చంద్ర యాదవ్.



**కోస్గి మేజర్ న్యూస్:** ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్తు ఉందని, చక్కని విద్యాబుద్ధులు నేర్పి భావిభారత పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయల పైనే ఉందని కోస్గి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ పూర్ణచంద్ర యాదవ్ అన్నారు.గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మండల విద్యావనరుల కేంద్రం లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసిన ఉపాధ్యాయులు వార్ల మల్లేశం, (జిల్లా పరిషత్ పాఠశాల మీర్జా పూర్), రామకృష్ణ జిల్లా పరిషత్ బాలుర కోస్గి), వీరమల్లేష్ (యూ పి ఎస్ నాచారం),విష్ణుచారీ (పీఎస్ బీసీ కాలనీ కోస్గి) ల సేవలు కొనియాడుతూ క్లబ్ అధ్యక్షులు పూర్ణచంద్ర యాదవ్ శాలువా పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం విద్యావనరుల ప్రాంగణం లోని సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కాబినెట్ సెక్రటరీ బెజ్జు వెంకట్ రాములు,ప్రతినిధి చంద్రశేఖర్,ఎం ఐ ఎస్ కో ఆర్డినేటర్ రత్నమాల సీఆర్పీ దస్తయ్య, వెన్న శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనది



**కృష్ణ మేజర్ న్యూస్ :** విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్ది వారి జీవితానికి సార్ధకత తీసుకువచ్చే ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని పిఆర్టి యుటిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. జనార్దన్ రెడ్డి, నోడల్ ఆఫీసర్ నిజముద్దీన్, ప్రధానోపాధ్యాయులు డీ. శేఖర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ముడుమల్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ జయమ్మ, ప్రధానోపాధ్యాయులు తిమ్మన్న, బి టి యం ఫౌండేషన్ అధినేత బి. తిమ్మయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, రమణ, కుర్మన్న ,మీనా కుమారి, రాధా రాణి ,మాధవి, గాయత్రి, లక్ష్మీనారాయణ, సదానంద్ సురేష్, మహేశ్వరి ,నిజగుణ శివయోగి, కలిముద్దీన్ ,సురేష్, అంజప్ప, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** సమాజంలో ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని లయన్స్ క్లబ్ మక్తల్ బీమా అధ్యక్షుడు డివిచారి అన్నారు. మక్తల్ పట్టణం లోని బాలుర ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ శ్రవణ్ కుమార్, ట్రెజరరీ అంజన్ ప్రసాద్,సీనియర్ సభ్యులు బి కొండయ్య, రాజుల ఆశిరెడ్డి, చంద్రకాంత్ గౌడ్, రమేశ్ రావు,అనుగొండ శ్రీనివాసులు, జైపాల్ రెడ్డి, కర్ని స్వామి, సత్య ఆంజనేయులు, సాయి జ్యోతి వెంకటయ్య, పాపిరెడ్డి, మామిళ్ల పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా శ్రీ సాయి స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం



**నారాయణ పేట మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి స్కూల్ లో విద్యార్థులు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువులను శాలువా తో సన్మానం చేసి ఉపాధ్యాయ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేశ మొట్టమొదటి ఉప రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు శేషమ్మ, కరస్పాండెంట్ సాయిలీల మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని జీవితంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ అంతటి వారు కావాలని తెలిపారు.సర్వేపల్లి రాధాకృష్ణ యొక్క జీవిత చరిత్రను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలప్ప, ఉపాధ్యాయులు అమీనా, హెచ్.నర్సింహా, సునీల్ రెడ్డి, సురేందర్గౌడ్, రాధాకృష్ణ, మనీలా, హరీష్, ఉమ, మంజూష, ఆంటోని, శివ, శివఅమర్, సురేష్, వనిత,సంజ జయశ్రీ,సుమ,సుమలత,అనసూయ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన వేడుకలు.



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవం, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన వేడుకలను గురువారం ఘనముగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయుల మెమొరీ కి సంబంధించిన ఆట పోటీలు ఏర్పాటు చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సర్వేపల్లి రాధాకృష్ణన్ అడుగుజాడల్లో నడుస్తూ తామనుకున్న లక్ష్యాన్ని సాధించాలని అన్నారు.ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మురళీధర్ రెడ్డి, కృష్ణమాచారి, వరప్రసాద్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

### రిటైర్డ్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**మక్తల్ మేజర్ న్యూస్ :** సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సెప్టెంబర్ 5 ,ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని, మక్తల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ సంఘం ఆధ్వర్యంలో గురువారం కన్యకా పరమేశ్వరి దేవాలయంలో పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడు విశ్రాంత పీఈటి బి .గోపాలం అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరై, సర్వేపల్లి రాధాకృష్ణన్ పూజా కార్యక్రమం నిర్వహించి ,నివాళులర్పించి ఆయన మాట్లాడుతూ... మక్తల్ సంఘం ఆధ్వర్యంలో రిటైర్డ్ టీచర్స్ సన్మాన కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, విశ్రాంత ఉపాధ్యాయులు తమ విజ్ఞానాన్ని , అనుభవాలను విద్యార్థులకు అందించాలని, సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శాలను ముందుకు తీసుకువెళ్లాలని, ఉపాధ్యాయులు అంటే నాకు అపారమైన గౌరవం అని, రిటైర్డ్ ఎంప్లాయిస్ కు నా వంతు పూర్తి సహకారం అందిస్తానని, త్వరలో పెన్షనర్స్ సంఘానికి భవనం నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పెన్షనర్స్ సంఘ%శీ% అధ్యక్ష కార్యదర్శులు బి.గోపాలం ,బి. భాస్కర్ ను అభినందించి, వందమంది విశ్రాంత ఉపాధ్యాయులను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శాలువలతో ఘనంగా సన్మానించారు .భోజనం వసతి కల్పించిన కోశాధికారి సిద్ధి లింగయ్యను అభినందించారు, ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు బి. గోపాలం,బి.భాస్కర్, బి. సంజన,ఎం.భాస్కర్ రెడ్డి ,సూర్యప్రకాష్, రామ్ చందర్, వెంకటయ్య, కిష్టయ్య గౌడ్, అరుణ, సుజాత, నర్సమ్మ ,విద్యావతి ,ప్రేమలత, తులసప్ప, జగదీష్, సత్యనారాయణ,నాగిరెడ్డి, వాస్తు కృష్ణయ్య, నారాయణరెడ్డి,మల్లికార్జున్, సయ్యద్ మౌలానా, కాంగ్రెస్ నాయకులు ఆనంద్ గౌడ్ ,బోయ రవి, కట్ట సురేష్, గణేష్, నాగేందర్ ,వందమంది విశ్రాంత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**ధరూర్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని అనంత ఫంక్షన్ హాల్ లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ ,ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతినే ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా ఉపాధ్యాయులు అందరికీ నా శుభాకాంక్షలు తెలిపారు. విలువలతో కూడిన విద్యను అందిస్తూ సమాజానికి దిక్సూచిగా నిలుస్తున్న ఉపాధ్యాయులు నాకు నిత్య స్ఫూర్తి అన్నారు.ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు.జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎంపిక అయిన జడ్.పి.హెచ్.ఎస్. ధరూర్ ఉపాధ్యాయులు జ్యోతి లక్ష్మి మరియు నరేష్ కు ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి.ఈ సందర్భంగా వారికి పాఠశాల ఉపాధ్యాయులు మిత్రులు అభినందనలు తెలియదు చేసినారు.జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలు బి.కళ్యాణి ఎస్జిటి ఎం.పీ.పీ.ఎస్. ధరూర్ సన్మానిస్తున్న జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మరియు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అభినందనలతో జిహెచ్ఎం జడ్.పి. హెచ్.ఎస్.ధరూర్

## మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుకు ఎమ్మెల్యే చర్యలు



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆవరణలో మహిళ స్వయం సహాయక బృందం ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు మహిళా శక్తి క్యాంటీన్ సేవలను ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గురువారం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మహిళలతో స్థలాన్ని పరిశీలించారు. త్వరలోనే మహిళా సంఘాల చేత క్యాంటీన్ నిర్వహణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు.

## నేడు అతిథి అధ్యాపకుల (డెమో) మౌఖిక పరీక్ష

### - ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి. ఈశ్వరయ్య

**వనపర్తి రాజీవ్‌చౌక్, మేజర్‌న్యూస్:** వనపర్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 2024- 25 విద్యా సంవత్సరానికి గాను అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరికి శుక్రవారం ఉదయం 10:00 గంటలకు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో డెమో పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి. ఈశ్వరయ్య ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ విధిగా డెమో (మౌఖిక పరీక్ష ) కు నిర్దిష్ట సమయంలోగా హాజరవ్వాలని ఆయన తెలిపారు.

## గవర్నర్‌ను కలిసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**వెల్దండ, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తో పాటు కమిషన్ సభ్యులు గురువారం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను. మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్ కు పుష్ప గుచ్ఛం అందజేశారు. రాష్ట్రంలో ఫుడ్ కమిషన్ చేపట్టిన కార్యక్రమాలను గవర్నర్ దృష్టికి తీసుకు వెళ్లినట్టు గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## నీట మునిగిన పంటలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చెరువులు,కుంటలు కాల్వలు పొంగి పోర్లి, ప్రవహించడంతో వేలాది ఎకరాలు పంటలు నీట మునిగాయి. రైతులు దిక్కుతోచని స్థితిలో లబోదిబోమంట ఎన్నారు. మండల పరిధిలోని కున్సి గ్రామంలో భారి వర్షాల కురవడంతో గురువారం మెయిన్ కెనెల్ కాలువ తెగిపోవడంతో 100 ఎకరాల వరకు పంటలు నీట మునగటంతో రైతులను తీవ్రంగా నష్టపోయారు. ఆ గ్రామనికి చెందిన రైతు సొమకోల నర్సిములు వరి,పత్తి దాదాపుగా 10 ఎకరాల వరకు సాగు చెశాడు. కాలువ తెగి పొలంలో నీళ్లు నిలిచాయి. అటు ఎరువులు, పత్తి విత్తనాలకు, నాట్లు వేయటకు ,కలుపు తీయటకు , ట్రాక్టర్, కూలీల ఖర్చులు మొత్తం లక్షల్లో పెట్టుబడి పెట్టి అకాల వర్షాల నేపథ్యంలో పంట నీట మునగడంతో సర్వం కోల్పోయినని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు నీటమునిగిన పంటల వివరాలు నమోదు చేసుకొని ప్రభుత్వం పంట నష్టపరిహారం చెల్లించి తనను, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# సొసైటీలు అభివృద్ధి చెందితేనే ...డిసిసిబి అభివృద్ధి చెందుతుంది

### - డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి



**అలంపూర్ మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు ప్రాథమిక వ్యవసాయ సంఘాలే అన్ని రకాలుగా సహకారిగా ఉంటాయని డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం నాడు అలంపూర్ పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన జోగులాంబ గద్వాల జిల్లా స్థాయి పీఏసీఎస్ చైర్మన్లు, కార్యదర్శిలు, బ్యాంకు అధికారులతో సమీక్ష సమావేశం కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జోగులాంబ గద్వాల జిల్లా లోని రైతులు ఆహార ధాన్యాలతో పాటు వాణిజ్య పంటలు కూడా బాగా పండిస్తారని, కానీ ఏ బ్యాంకుకు కూడా ఎక్కువ స్థాయిలో పంట రుణాలు ఇవ్వడం లేదని ఆయన అన్నారు. అందుకే ప్రాథమిక వ్యవసాయ సంఘాల ద్వారా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి ఒక్క ఎకరానికి వాణిజ్య పంట వేస్తే 60 వేల దాకా పంట రుణం ఇచ్చే అవకాశం ఉందని, అంతేగాక పౌల్ట్రీ , బర్రెలు గొర్రెలు, తదితర స్కీముల కూడా దీర్ఘకాలిక రుణాలు కింద పరిమితి లేని రుణం అందజేస్తామన్నారు. గ్రామీణ ప్రాంత రైతులకు తమ పిల్లల ఉన్నత చదువులకు ఎడ్యుకేషన్ లోన్ కావాలంటే వాణిజ్య బ్యాంకులు సవాలక్ష కండిషన్లు పెడతాయని,కానీ తమ డీసీసీబీ బ్యాంకు ద్వారా వారి పొలాన్ని మార్టిగేజ్ చేయించి 25 లక్షల వరకు ఇస్తామన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో రైతులు గృహ నిర్మాణం చేయాల్సిస్తే వారి భూమి తనఖాతో పది లక్షల వరకు రూరల్ హౌసింగ్ స్కీంకింద రుణం అందజేస్తామన్నారు. కర్షకమిత్ర పథకం కింద ఐదు ఎకరాల వరకు భూమిని మార్ట్ గేజ్ చేసుకుని పది లక్షల రూపాయల వరకు రుణ సాయం అందిస్తామన్నారు. ప్రతి రైతు కూడా మా బ్యాంకు ద్వారా ఇచ్చే రుణాలను సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు ఆయన సూచించారు. రైతులకు ఎప్పుడైనా రుణాల విషయంలో ఎవరికైనా ఇబ్బందులు తలెత్తుతే వెంటనే సంబంధిత అధికారిని కానీ ఉమ్మడి జిల్లా పిఏ సి ఎస్ చైర్మన్ అధ్యక్షులు కోతుల మధుసూదన్ రెడ్డి ని కానీ సంప్రదించాలని రైతులకు తక్షణమే రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ రంగారెడ్డి, ఉమ్మడి పాలమూరు జిల్లా పిఏసిఎస్ చైర్మన్ల ఫోరం అధ్యక్షులు పోతుల మధుసూదన్ రెడ్డి, డిసిసిబి జనరల్ మేనేజర్ పురుషోత్తం రావు, డీజీఎం కృష్ణ ప్రసాద్, ఏజీఎంలు శ్రీనివాస్, రమేష్, జిల్లాలోని 10 సింగిల్ విండో చైర్మన్లు,బ్యాంకు మేనేజర్లు, సూపర్వైజర్లు, సహకార సంఘాల కార్యదర్సులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రూ.68.5 లక్షల నల్ల బెల్లం పట్టివేత

### -21.3 టన్నులు స్వాధీనం - ఇద్దరు సప్లయర్స్ పై కేసు నమోదు, అరెస్ట్





**జడ్చర్ల మేజర్ న్యూస్ :** విశ్వసనీయ సమాచారాలతో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు రూ. 68.5 లక్షల విలువైన 21.3 టన్నుల నల్లబెల్లాన్ని గురువారం స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ అదేశాలతో నాటుసారాను నిర్మూలించాలనే లక్ష్యంతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఎక్సైజ్‌శాఖ విస్తృతంగా దాడులు చేస్తుంది. నాటుసారా తయారీని ప్రోత్సహించి లబ్ధి లబ్ధిపొందాలని, పల్లెలకు నాటుసారా తయారీకి వినియోగించే నల్ల బెల్లం సరఫరా చేసే ప్రత్యేక నజర్ పెట్టింది. ఈ నేపథ్యంలో నల్లబెల్లం తరలుతున్న లారీని స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులపై ఎక్సైజ్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్ నుంచి చాలా కాలంగా నాగర్ కర్నూలు జిల్లాలోని తెలకపల్లి కి నాటుసారాకు వినియోగించే బెల్లం, పటికను పోలీసులకు దొరకకుండా సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. మహబూబ్‌నగర్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ పోలీసులు పక్కాగా అందుకున్న సమాచారం జడ్చర్ల బస్ స్టాండ్ దగ్గర రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు హైదరాబాద్ నుంచి వచ్చిన అశోక్ లేలాండ్ దోస్త్ టిఎస్06యుడి 8908 వాహనాన్ని నిలిపి తనిఖీలు నిర్వహించగా అందులో ఉన్న 60 బ్యాగుల బెల్లం (ఒక బ్యాగులో 30 కేజీలు) మొత్తం 1800 కేజీల బెల్లాన్ని, 10 లీటర్ల నాటుసారాను మరియు 20 కేజీల పటిక ను పట్టుకున్నారు. ఇట్టి బెల్లాన్ని సరఫరా చేస్తున్న సింగరేణి కాలనీకి చెందిన కాట్రావత్ శ్రీనును అరెస్ట్ చేశారు. అతడ్ని విచారించాగా దేవదరుకుంటా, తెలకపల్లికి తీసుకెళ్తున్నని తెలిపినట్టు సమాచారం . నిందితుడిని అధికారులు వెంటబెట్టుకుని వెళ్లి హైదరాబాద్ లోని శివరాంపల్లి క్రాస్ రోడ్ దగ్గర ఉన్న అశోక్ లేలాండ్ లారీ కె ఏ 28 బి 6609 లో ఉన్న 650 సంచుల నల్ల బెల్లం, ఒక్కో సంచి 30 కేజీలు మొత్తము 19500 కేజీలు, 40 కేజీల పటిక, 40 లీటర్ల సారాయిని స్వాధీనం చేసుకున్నట్టు అధికారులు తెలిపారు. లారీలో ఉన్న కర్ణాటక లోని బీదర్ కు చెందిన ఎం.డీ రఫీ ని అరెస్ట్ చేశారు. ఇట్టి బెల్లం, సారాను నాగర్ కర్నూల్, సూర్యాపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, జనగామ జిల్లాలకు అమ్ముతున్నానని ఒప్పుకున్నట్లు అధికారులు తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు పట్టుకున్న రెండు వాహనాలు, 21.3 టన్నుల బెల్లం విలువ మొత్తము కలిపి రూ.68.5 లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు. బెల్లాన్ని పట్టుకున్న టాస్క్ లో ఎన్ఫోర్స్మెంట్ ఏఈఎస్ శ్రీనివాస్, సీఐలు బాలకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, శారద, విప్లవ రెడ్డి, ఎస్సై సృజన్ రావు, నాగరాజు తోపాటు సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా బెల్లం సరఫరా చేస్తున్న వాహనాలను పట్టుకున్న ఎన్ఫోర్స్మెంట్ మెంట్ అధికారులను, సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ అసిస్టేంట్ కమిషనర్ విజయ భాస్కర్‌రెడ్డి అభినందించారు.

## దళిత జర్నలిస్టుల ఫోరం ఏర్పడడం చాలా సంతోషకరం

### - ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**గద్వాలమేజర్ న్యూస్ :** రాష్ట్రంలో దళిత జర్నలిస్టుల ఫోరం ఏర్పడడం చాలా సంతోషకరమని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చైతన్య సభ కరపత్రికలను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రాష్ట్ర చైతన్య సభల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అదేవిధంగా దళిత జర్నలిస్టులు చాలామంది ఉన్నారు, అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కాశపోగు జాన్ మాట్లాడుతూ.ఎం హైదరాబాదులోని రవీంద్రభారతిలో 27న జరిగే రాష్ట్ర చైతన్య సభలకు ప్రతి ఒక్క దళిత జర్నలిస్టులు పాల్గొని.. సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, ఎంపీపీ విజయ్, యూత్ నాయకులు గోవిందు, జిల్లా అధ్యక్షులు వెంకటన్న, తిరుమల రాములు తిరుమలేష్, శాంతన్న తదితరులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757